నవతెలంగాణ

1

మనుసు తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

శనివారం అక్టోబర్ 5, 2024

నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలి

నగర మేయర్ గుండు సుధారాణి

దేశాయిపేట ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు నీటి నాణ్యత నిర్ధారణను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధర్మాసాగర్ నుండి వచ్చే నీటిలో (రా వాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఈ రంగారావు, కృష్ణమూర్తి, రవీందర్ పాల్గొన్నారు.



ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి సూచించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణంలోని 10వ డివిజన్‌లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను అధికారులు, సంబంధిత సిబ్బంది కూడా ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. 10వ డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి నిర్వహిస్తున్నందున, ఈ డివిజన్‌లో సుమారుగా 199 కుటుంబాలకు సర్వే ఇప్పటి వరకు 60కి పైగా కుటుంబాలను సర్వే నిర్వహించినారని, మిగతా కుటుంబాలను తొందరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్‌సాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఈ జోనా,పదవ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ : ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శుక్రవారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 12వ వార్డ్ డాక్టర్స్ కాలనీ లో క్షేత్ర స్థాయిలో సర్వే తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబ ముతో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 12వ వార్డులో నాలుగు టీంలు సర్వే నిర్వహిస్తున్నట్లు, ఈ పైలెట్ వార్డులో 280 కుటుంబాలు ఉన్నాయని, అందులో 120 కుటుంబాలకు సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ కష్టారెడ్డి, ఆర్ఓ యూసుఫ్, షాజది బేగం తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆవరణలో సీసీ నిర్మాణం

ఎట్టకేలకు స్పందించిన అధికారులు

ఎమ్మెల్యే ఆదేశంతో సొసైటీ సొమ్ముతో పనులు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఊకల్ సొసైటీ ఆవరణలో శుక్రవారం అధికారులు సీసీ నిర్మాణ పనులు చేపట్టారు. 'అంతా ఆగమాగం....సహకార సంఘం సభ్యుల తిప్పలు వర్ణనాతీతం...రైతన్నల గోడు పట్టించుకునే వారే లేరా' అనే శీర్షికతో గతంలో వార్తా కథనం ప్రచురితమైంది. ఈ విషయంపై ఇటీవల జరిగిన సమా వేశంలో కూడా ఎమ్మెల్యే రేవూరి సొసైటీపై చర్చించారు. దీంతో సొసైటీ ఆవరణలో మొత్తం సీసీ ఏర్పాటు కోసం 5మ్యాన్ కమిటీ వేసి సొసైటీలోని నిధులతో పనులు చేపడుతున్నట్ల సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా 5మ్యాన్ కమిటీ సూచనల మేరకు నాణ్యత ప్రమాణాలతో కూడిన సీసీ పోస్తున్నట్టుగా తెలిపారు. వే బ్రిడ్జి మరమ్మత్తులు కూడా చేయనున్నట్టు సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ తెలిపారు. ఈ 5 మ్యాన్ కమిటీలో నోడల్ ఆఫీసర్, ఎండీ, చైర్మన్, ఇద్దరు డైరెక్టర్లు, సిఈవో వున్నారని తెలిపారు.



పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో పంటక్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి అమతి కె. అనురాధ సందర్శించారు. ఏఓ నాగరాజు, ఏఈఓ నవీన్ తో కలిసి పంటలను సందర్శించిన అనురాధ పత్తి పంటల రైతులకు పలు సూచనలు చేశారు. ప్రత్తి పంట ప్రస్తుతం ప్రత్తి తమరు, ప్రత్తి తీసుకొని దశలో వుందని, పంటలో తెల్లదోమ నివారణ కోసం డైఫెను ధుమూరాన్ మందును 200 గ్రాముల ముందును 200 లీటర్ల నీటిలో కలిపు పిచికారి చేస్కుని నివారించవచ్చున్నారు. నీటి పారుదల వసతి ఉన్న పత్తి పంటల్లో 19-19-19 లేని క్రమంలో ఆగ్రోమిన్ మాక్స్ ను ఎకరాకు 200 గ్రాముల చొప్పున పిచికారి చేయటతో కాయ దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రత్తి , వరి, మిరప పంటలలో బయో ఉత్పాదిత మందులు నిషేధించాలన్నారు. ప్రత్తి పంటల్లో గూలాబిరంగు పురుగు నివారణకాసం ముందస్తుగా ప్రొఫినాఫాస్ 300 మిల్లీమీటర్లను 250 మిల్లీలీటర్ల వేప నూనెకు కలిపి ఏకరాకు కలిపి పిచికారి చేస్తే గూలాబి రంగు పురుగు ఉధతి తగ్గించవచ్చున్నారు. ఈ కార్యమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, వ్యవసాయ విస్తరణాధికారి నవీన్, రైతులు పాల్గొన్నారు.



ఎగ్ కార్ట్ బండ్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

పేదలు మరింత ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు పర్వతగిరి మండల కేంద్రంలో కూరపాటి తులసమ్మ, చిరుకొండ నర్సయ్య, నెదునూరి విజయలక్ష్మి, పెండ్యాల నవీన్‌కు శుక్రవారం నేషనల్ ఎగ్గ్ కో ఆర్డనేషన్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సహకరంతో ఎగ్గ్ కార్ట్ బండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోనె విజయలక్ష్మి సంపత్,బోట్ల కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ ఆదొండ బిక్షపతి,నాయకులు కంటెం ఏకాంతం, కొండ వెంకటేశ్వర్లు ,నూనె ఏకాంతం, చీదూరు తిరుపతి, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు జూలపెల్లీ దేవేందర్‌రావు, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు డాక్టర్ జిల్లా శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బూర శ్యాం, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు అండగా ప్రజా ప్రభుత్వం

ఆకట్టుకున్న పూర్వ జానపద కళలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ కళలకు ప్రాధాన్యం పెరుగడంతోపాటు కళాకారుల్లో ఆత్మ విశ్వాసం పెరిగింది. జానపదం, నత్యం, సంగీతం, యక్షగానం, బుర్రకథ, హరికథ, రంగస్థల నాటకాలు ఇలా అన్ని కళారూపాలకు సర్కారు ప్రాధాన్యమిస్తున్నదని కళాకారులకు అండగా ఉండి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వర్ధన్నపేట పట్టణంలో కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్)ఆధ్వర్యంలో శుక్రవారం జానపద మహోత్సవాలు 2024 ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. జానపద మహోత్సవాలు 2024లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళారూపాల కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్) మాట్లాడుతూ కళాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు జానపద మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందుకు తెలంగాణా ప్రభుత్వం భాషా సంస్కతిక శాఖ,భాషా సాంస్కతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికష్ణ సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. ఈ ఉత్సవాలకు శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నత్య ఒగ్గు డోలు ,కోలాటం, యక్ష గానం కళాకారులు హాజరై వారి కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం కళాకారులు సాంస్కతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం కళాకారులు, ప్రభుత్వ ఆమోదిత కళాకారుల టీమ్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ రంగాన్ని విస్మరిస్తున్న కేంద్రం

ఎలక్ట్రిక్ బస్సులు ప్రైవేటు సంస్థలకే..

వరంగల్ రీజియన్‌లో 82ఎలక్ట్రిక్ బస్సులు

ఎలక్ట్రిక్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే మహిళలకు ఫ్రీ..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ రంగాన్ని విస్మరించి ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకే సబ్సిడీని ధారాదత్త చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా రవాణా రంగంలో ఎలక్ట్రిక్ బస్సులను కేవలం ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకే ఇచ్చి చేతులు దులుపుకుంటుంది. దీంతో ప్రభుత్వ రంగంలో వున్న టీఎస్‌ఆర్టీసి వంటి సంస్థలు ఈ బస్సులను వినియోగించుకోవడం తప్పా వీటితో లాభాలనార్జించే అవకాశం లేకుండాపోయింది. ఆర్టీసి సిబ్బంది కాకుండా ప్రైవేటు సంస్థల సిబ్బంది మాత్రమే ఈ బస్సులను నడుపనున్నారు. కేంద్రం తన నిధులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడానికే నియమ, నిబంధనలను రూపొందించి ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వ్యక్తులే నడుప నుండడంతో ఆర్టీసిలో సిబ్బంది ఉద్యోగ భద్రత కరువైంది. టిఎస్‌ఆర్టీసిలో ఒక్కో బస్సుకు ఆరుగురు సిబ్బంది అవసరం. ఎలక్ట్రిక్ బస్సుకు ఒక్కోదానికి ముగ్గురు సిబ్బంది అవసరం. వీరందరూ ప్రైవేటు కంపెనీ పరిధిలో పని చేయనున్నారు. దీంతో ఆర్టీసిలో ఉద్యోగుల సంఖ్య తగ్గనుంది. గతేడాది 825ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ ఏడాదిలో 1,035ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని లక్ష్యంగా నిర్ణయించు కున్నారు. ఈ బస్సులన్నింటినీ



ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం దారాదత్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న రోడ్డు రవాణా సంస్థలను కేంద్రం విస్మరించింది. పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు ఇచ్చిన కేంద్రం వారికి భారీ సబ్సిడీలను అందచేస్తుంది. ఈ బస్సుల నిర్వహణ, ఆపరేషన్ యావత్తు ప్రైవేటు కంపెనీలు మాత్రమే పర్యవేక్షించ నున్నాయి. ఆర్టీసి వంటి సంస్థలకు వీటి నిర్వహణలో, యాజమాన్యంలో ఎలాంటి అధికారాలు లేకపోవడం గమనార్హం. హైద్రాబాద్‌లో మియాపూర్ డిపో కేంద్రంగా ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు.

రెండు గంటల ఛార్జింగ్‌తో 225 కిలోమీటర్లు..

రెండు గంటల పాటు ఛార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్ల మేరకు ఈ బస్సులో ప్రయాణం చేసే అవకాశముంది. ఈ బస్సులను ఛార్జింగ్ చేయడానికి 11కెవి కండక్టర్‌తో పాటు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు.

వరంగల్ రీజియన్‌కు 82ఎలక్ట్రిక్ బస్సులు

వరంగల్ రీజియన్‌కు 82ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఈ బస్సులు వరంగల్ 2డిపో కేంద్రంగా నడుపనున్నారు. ఇందుకుగాను 16ఛార్జర్ పాయింట్లను డిపోలో ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 11కెవి కండక్టర్‌తో పాటు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాన్స్‌కో ఏర్పాటు చేసింది. జై భారత్ మారుతీ లిమిటెడ్ (జెబిఎం కంపెనీ) అధికారులకు డిపోలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కంపెనీ సిబ్బంది ఆధ్వర్యంలోనే ఆపరేట్ చేయనున్నారు. ఆర్టీసి అధికారులకు, సిబ్బందికి వీటితో ఎలాంటి సంబంధం లేకపోవడం గమనార్హం. ఈ బస్సులను సైతం ప్రైవేటు కంపెనీ సిబ్బంది మాత్రమే నడుపనున్నారు. నవంబర్ మాసంలో ఎలక్ట్రిక్ బస్సులను వరంగల్ రీజియన్‌లో నడపడానికి రంగం సిద్ధమైంది. ఎలక్ట్రిక్ బస్సులన్నీ ప్రైవేటు కంపెనీలకు సంబంధించినవే కావడంతో టిఎస్‌ఆర్టీసిలో ఉద్యోగుల సంఖ్య తగ్గనుంది. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సులో ముగ్గురు సిబ్బంది పని చేయనున్నారు. దీంతో వరంగల్ రీజియన్‌లో 82బస్సులను ప్రవేశపెడితే 246 మంది సిబ్బంది ప్రైవేటు వారే ఈ బస్సులను నడుపనున్నారు. క్రమేణా కేంద్రం ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచడానికి నిర్ణయించింది. ఇదే జరిగితే ఆర్టీసిలో ఉద్యోగుల సంఖ్య తగ్గి పూర్తిస్థాయిలో టిఎస్‌ఆర్టీసి ప్రైవేటుపరమయ్యే అవకాశాలున్నాయి.

ఎక్స్‌ప్రెస్‌లో మాత్రమే మహిళలకు ఫ్రీ..

ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ఎక్స్‌ప్రెస్ బస్సులో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఫ్రీ బస్సు ప్రయాణం వుంటుంది. సూపర్ లగ్జరీ, సెమి డీలక్స్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లేదు. సూపర్ లగ్జరీ, సెమి డీలక్స్ బస్సుల్లో మహిళలకు తప్పా మిగతా ఉచిత ప్రయాణమున్న జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రయాణించడానికి అవకాశం కల్పించారు.

లింగాల పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి

పెండ్లివాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పునరుద్దరించి

వ్యవసాయ భూములకు సాగు నీరు అందించాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన లింగాల గ్రామంలోని ఆదివాసి రైతుల, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పెండ్లి వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రోత్సహించి వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం లింగాల గ్రామంలోని సీపీఐ(ఎం) మహా సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి



వెంకటరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది పోడు రైతులకు మాత్రమే పట్టాలు ఇచ్చిందని, ఇంకా చాలా మంది రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం అందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2003లో లింగాల గ్రామంలో పెండ్లి వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించారని, ఆ పనులు పూర్తికాకుండానే మధ్యలోనే నిలిపి వేశారని ఆరోపించారు. వెంటనే ఆ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి త్వరగా పనులు పునరుద్ధరించి సాగునీరు అందించాలని కోరారు. లింగాల గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటికీ రహదారి సౌకర్యం లేదని, రోడ్డు వేసి రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. కొడిశల, లింగాల గ్రామాల మధ్యలో సుమారు 7కిలోమీటర్ల రోడ్డు కంకర పోసి నిలిపి వేశారని ఆయన మండిపడ్డారు. ఉన్నతాధి కారులు వెంటనే స్పందించి బీటీ రోడ్డు పనులు నాణ్యతగా తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా కోరం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఊకె ప్రభాకర్, ఊకె నాగేశ్వర్ రావు, జన్ను ఎల్లయ్య, పెనక కాంతారావు, ఊకె సమ్మక్క, పూనెం సుధాకర్, పాయం నారాయణ, తోలేం చంద్రయ్య, కోరం సారయ్య, పెనుక ఉపేంద్ర , పూనెం అబ్బయ్య, జన్ను చంద్రకళ, చాపల పెంటమ్మ, కోరం సునీత, ఊకె సుమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా...

ప్రమాదం నుండి తప్పించుకున్న డ్రైవర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎదురుగా వచ్చే కారును తప్పించడం కోసం రోడ్డు పక్కకు సైడ్ ఇవ్వడానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పంట పొలంలో బోల్తా పడిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..గొల్లపల్లి గ్రామానికి చెందిన గోస్కుల ప్రభాకర్ తన ట్రాక్టర్‌లో మొక్కజొన్నలను తీసుకొని వెళ్లి నర్సంపేట మార్కెట్‌లో పోసి తిరిగి ఇంటికి వస్తున్నాడు. గొల్లపల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా కారు వస్తుండడంతో దానికి సైడ్ ఇవ్వడానికి రోడ్డు పక్కన దిగుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న పంట పొలంలో బోల్తా పడింది. ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షానికి రోడ్డు ఒకచోట మొత్తం కొట్టుకుపోయిందని మట్టి పోసి తాత్కాలికంగా మరమత్తులు చేశారని, రోడ్డు సరిగా లేకపోవడంతో పాటు రోడ్డు ఇరుకుగా ఉండి రెండు వాహనాలు కూడా వెళ్లలేకుండా ఉండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు.

నగర ప్రజల్లో వాడ్రా గుబులు

హైదరాబాద్ తరహాలో వరంగల్‌లో త్వరలో ఏర్పాటుకు సన్నాహాలు

కార్యచరణలో నిమగ్నమైన అధికారులు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు సమాచారం

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని కుదిపేస్తున్న హైడ్రా తరహాలో వరంగల్ నగరంలో కూడా వాడ్రాకు కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు విశ్వాసనీయ సమాచారం. హైడ్రా రీతిలో వాడ్రా కూడా తమ కార్యచరణను త్వరలో ప్రారంభిస్తున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. దీంతో నగరంలోని బఫర్ జోన్‌లో చెరువులు కుంటలు తదితర ప్రాంతాల్లో వెలసిన విలాసవంతమైన భవనాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదని పలువురు అనుకుంటున్నారు. దీంతో పాటు భద్రకాళి చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, కట్ట మల్లన్న చెరువు, బంధం చెరువు, వడ్డేపల్లి చెరువు తదితర సమీప ప్రాంతాల్లోని కుంటల్లో గతంలో అనుమతులు లేకున్నా కట్టడాలతో పాటు ఫుల్ ట్యాంక్ లెవెల్ జోన్‌లో ఉన్న నివాసయోగ్యమైన ప్రాంతాల్లోని భవనాలను కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్న మధ్యతరగతి కుటుంబాల పరిస్థితులు అగమ్య గోచరంగా మారిపోతాయని సంశయాలు లేకపోలేదు. ఇది ఇలా ఉంటే గతంలో పేద బడుగు బలహీన వర్గాల వారు 30ఏళ్ల నుండి గుడిసెలు



వేసు కొని నివాసం ఉంటున్నవారు ప్రస్తుతం నిర్మాణాలు కలిగి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, నీటి సదుపాయం ఉన్నప్పటికీ కూడా కుంటల ఆక్రమణ నిర్మాణం జరిగిందన్న నెపంతో ఇలాంటి వాటి కూడా ముప్పు ప్రమాదం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు.

నగర ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనలు

హైదరాబాద్‌లో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలతో వరంగల్ జిల్లాలో కూడా ఇటీవల అధికారులు పంపిన ప్రతిపాదనలతో బఫర్ జోన్‌లో సొంత భవనాలు నిర్మించుకుని నివాసముంటున్న ప్రజలు ఆందోళనల చెందుతున్నారు. గతంలో బిల్డర్లు కుంటలను ఆక్రమించుకొని కొంతమంది అధికారులతో లేఅవుట్ ప్లాట్‌లకు అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టి చాలామందికి అమ్మకాలు జరిపిన సందర్భంలో కొనుగోలు చేసిన వారు అభద్రత భావంలో ఉన్నారు. ఎప్పుడు వాడ్రా వస్తుందో, తమ గృహాలను కూల్చివేస్తారేమో అనే అభద్రతాభావంలో పడిపోయి ఆందోళన చెందుతున్నారు.

ప్రమాదఘటికల్లో ఎఫ్టీఎల్‌లోని నివాసాలు

గ్రేటర్ వరంగల్ పరిధిలో కొన్నేండ్ల క్రితం నుండి చెరువుల పరిసర ప్రాంతాల్లో వెలసిన నివాస గృహాలు వాడ్రా రాకతో కనుమరుగయ్యే పరిస్థితి నెలకొని ఉందని పలువురుచర్చించుకుంటున్నారు. ఇటీవల వాట్సప్‌లో చక్కర్లు కొట్టిన కొన్ని ఎఫ్టీఎల్ ప్రాంతాల గురించి చిన్న వడ్డేపల్లి చెరువు బంధం చెరువు వడ్డేపల్లి చెరువు 20పరిసర ప్రాంతాల్లో ఉన్న అధికారిక అనధికారిక కట్టడాలు కూడా ఎఫ్టీఎల్లో పెద్ద ఎత్తున ఉన్నాయని వాట్సాప్‌లో ప్రచారం జరిగింది. గతంలో కుంటలను, చెరువులను యథేచ్చగా ఆక్రమించిన కబ్జాదారుల వల్లే తెలిసితెలియక మోసపోయిన వారు బాధ్యులుగా మిగిలిపోతారా లేదా బాధితులుగా మిగిలిపోతారా దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వాడ్రా కార్యరూపం జరిగిన తర్వాత తెలుస్తుంది.

పేదల జోలికి రావద్దు : సీపీఐ (ఎం) నాయకులు సింగారపు బాబు)

వరంగల్ లో ఎంతో మంది ఇండ్లు లేని నీరు పేదలు వివిధ ప్రాంతాల్లో ఇండ్లు కట్టుకొని నివాసిస్తుంటే, హైడ్రా తరహాలో వరంగల్‌కు వాడ్ర వస్తుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనప్పటికీ పేదల ఇండ్ల జోలికి రావద్దు. నివాసం ఉంటున్న ఇల్లు లేని పేదలు రోడ్డున పడే పరిస్థితి ఉంటది.

నాలాల పైన కట్టిన నిర్మాణాలు కూల్చాలి : (పెరుమల్లా లక్ష్మణ్ వరంగల్)

వరంగల్ నగరంలో బడా నాయకులు నాలాలు ఆక్రమించి, బహుళ అంతస్థులు నిర్మించుకోవడం వల్ల నగరంలో వరద నీరు ఎటూ వెళ్లలేక పలు కాలనీలు జలమయమవుతున్నాయి. నాలాల మీద కట్టిన నిర్మాణాలు వెంటనే కల్చాలి. మొదట్లోనే అక్రమ నిర్మాణాలు అరికడితే ఎవ్వరికీ కూడా నష్టం వాటిల్లదు. సంబధిత అధికారులు ఆదిలోనే చర్యలు తీసుకోవాలి.

మత్స్య కార్మికులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి జిల్లా ప్రాంతం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్స హిస్తూ ముందుకు పోతు న్నారని అన్నారు. శుక్రవారం ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని తెలిపారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు సాదు రఘు, ఉపాధ్యక్షులు పులిగుజ్జి వెంకన్న, జాకారం సొసైటీ అధ్యక్షులు దండబోయిన రఘుపతి, కార్యదర్శి చొప్పరి నాగరాజు, సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



రోగులకు సదుపాయాలు కల్పించాలి

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీందర్

నవతెలంగాణ- ములుగు

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీందర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ జిల్లాల సందర్శన లోని భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల వద్దకు పోయి వారి అవస్థలు ఇబ్బందులు అడిగి తెలుసుకుని ,వారికి డాక్టర్లు అందించిన వైద్య సేవల గురించి ఆరా తీశారు. తరువాత పీడియాట్రిక్ ఇంటెన్సీ కేర్ యూనిట్ తదితర వార్డులను తిరిగి రోగుల వద్ద నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఆసుపత్రి యందు ఉన్న మౌలిక సదుపాయాలు రోగులకు అనుగుణంగా ఉన్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో మీటింగ్‌ను నిర్వహించి, ఆస్పత్రి నందు ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకుని, రోగులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆస్పత్రి సిబ్బందిని కోరారు. కోఆర్డినేషన్ ఉండాలి మెడికల్ కాలేజ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఈ ముగ్గురు సమన్వయంతో పనిచేసి రోగులకు సేవలు అందించాలని కోరారు. అటు తరువాత ఆసుపత్రి యందు మానవ వనరుల కొరత, గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ సంచాలకులతోపాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ములుగు జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ లాల్, ఆసుపత్రి ఆర్ఎంఓ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, నర్సింగ్ సూపర్డెంట్, ఆసుపత్రి సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



18న కేజీకేఎస్ 67వ వార్షికోత్సవ సదస్సు

నవతెలంగాణ-ములుగు

కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. జంగాలపల్లి తాటి వనంలో దేసిని రమేష్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన గీత కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవిగౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం 67ఏళ్ల ప్రయాణంలో సాధించిన విజయాలను తెలంగాణ రాష్టంలో ఈ పదేండ్లలో సంఘం చేసిన కార్యక్రమాలను యాది చేసుకొని భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు అక్టోబర్ 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 67వ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి సొసైటీ నుండి కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమం లోదేసిని రమేష్‌గౌడ్, పులి రమేష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, బొమ్మెర శ్రీనివాస్‌గౌడ్, మూల రత్నాకర్‌గౌడ్, కారుపోతుల సత్యంగౌడ్, రంగు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డీపీఓ దేవరాజ్ కుటుంబానికి మంత్రి సీతక్క



నవతెలంగాణ-పరకాల

ఇటీవల కాలంలో అనారోగ్యంతో ములుగు డీపీఓ ఒంటేరు దేవరాజ్ తండ్రి సారయ్య పరకాల పట్టణంలోని సీఎస్ఐ కాలనీ రెండవ వార్డులో మృతి చెందడంతో శుక్రవారం మంత్రి సీతక్క వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా డీపీఓ దేవరాజ్ తండ్రి చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం మంత్రి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, మచ్చ సుమన్, మడికొండ శీను, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా కార్యాలయం మార్పు



నవతెలంగాణ-ఐనవోలు

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా ఎంపీడీవో ఆఫీస్ హనుమకొండ నుండి ఐనవోలుకు మార్పు శుభ పరిణామం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన, పోరాటాలు అనేకసార్లు చేసి ప్రభుత్వం, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు చేసిన ఆందోళన ఫలితంగా వర్ధేపల్లిలో ఉన్న ఐనవోలు మండల ఎంపీడీవో ఆఫీసును మండల కేంద్రానికి రావడం జరిగిందన్నారు. దీనితోపాటు వెంకటాపురం గర్మిళ్లపెల్లిని ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలోనికి మార్చాలని, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్‌స్టేషన్ నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండలం ఏర్పడి సుమారు పదేళ్లుఅవుతున్నా నేటికీ పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాలకు సొంతభవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలో పాలన కొనసాగుతుందన్నారు. పోలీస్‌స్టేషన్ శిలాఫలకంవేసి ఏళ్లు గడుస్తున్నా నేటికీ నిర్మాణం చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

నందనం దగ్గర ఆకేరువాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌చేశారు. వెంటనే ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని భవన నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకలోని అమ్మ ఆదర్శ పాఠశాల సివిల్ పనులను శుక్రవారం టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ డిఈ రవీందర్ సందర్శించి పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకేమైనా పనులు ఉంటే రెండో విడతలో పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్పెషల్ ఆఫీసర్ రాజమణి, ఎంపీడీవో ఫణీచంద్ర పాల్గొన్నారు.

మోడీ హయాంలోనే దళితులపై దాడులు

నవతెలంగాణ-శాయంపేట

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని కేవీపీఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని మండల కార్యదర్శి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ కుల వివక్షత రూపుమాపాలని అరికట్టేదాంట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని, దళితులకు రక్షణ కరువైందని అన్నారు. 1998 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కెవిపిఎస్ ఏర్పడిందని, కేవీపీఎస్ ఏర్పడిన నాటి నుండి కుల వివక్షత, అంటరానితనంపై గ్రామాలలో, పట్టణాలలో వేలాది మంది కార్యకర్తలతో సర్వేల అధ్యయనం నిర్వహించి, 128 రకాల వివక్ష రూపాలను వెలికి తీసామని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పడడం కోసం దశల వారీగా 2004 నుండి 2013 వరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధన కోసం, దళితులపై జరుగుతున్న దాడుల దౌర్జన్యాల వ్యతిరేకంగా నిర్వహించిన బాధితులకు బాసటగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికిల్ల దేవయ్య, మారపల్లి మోహన్, చిరంజీవి, క్రాంతి, రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాలను పురస్కరించుకొని గ్రామాలలో పారిశుధ్య పనులను ముమ్మురంగా చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజమణి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని పత్తిపాక, మైలారం, శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయాల పరిధిలో ఆమె సందర్శించి పరిశీలించారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ నిర్వహించే ప్రదేశాలను ఆమె పరిశీలించి మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లుఏర్పాటు చేయాలని, చెరువుల వద్దకు చిన్న పిల్లలు వెళ్లకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఆ కారణంగా గొడవపడి కత్తితో పొడిచిన ఘటనలో ఐదుగురు పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కాట్రపల్లికి చెందిన మిరియాల నరేష్ బుధవారం భూపాలపల్లిలో దశదిన కార్యక్రమానికి హాజరై తిరిగి రాత్రి ఇంటికి రాగా, అతని ఇంటి ముందు రోడ్డుకు అవతల ఉన్న బందెల శ్రీకాంత్, గడ్డం కుమార్, గడ్డం రాజేశ్వర్, గడ్డం చరణ్, గడ్డం మహేశ్వరి అందరూ ఏకమై దుర్భషలాడుతుండగా, నరేష్ వారి వద్దకు వెళ్లి అకారణంగా ఎందుకు తిడుతున్నారని ప్రశ్నించడంతో తనపై అకారణంగా దాడి చేసి కొట్టినట్లు తెలిపారు. గడ్డం చరణ్ తనతో తెచ్చుకున్న చాకుతో నరేష్ కుడి,ఎడమ డొక్కభాగంలో రెండుసార్లు పొడిచినట్లు తెలిపారు. పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగానే తనపై కత్తితో పొడిచి చంపడానికి ప్రయత్నించారని నరేష్ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై హత్యాయత్నం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్మిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం హనుమకొండ జిల్లా మహాసభ జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ నగరంలో పబ్లిక్ గార్డెన్ అడ్డా వద్దా శీలం ఆనందంతో కలిసి ఆయన జిల్లా మహాసభ పోస్టర్ విడుదల చేశారు. మహాసభ మడికొండ పెట్రోల్ బంక్ పక్కన కరీష్మా గార్డెన్ లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లాగల్ల సాంబయ్య,దాసు, వెంకటేష్, శ్రీశైలం, ఆంధ్ర మేస్త్రీ, శేరాలు, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువ చైతన్య సభ్యులకు సౌండ్ సిస్టం అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహారాపూర్‌కు చెందిన యువచైతన్య యూత్ సభ్యులకు గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు కుక్కల బిక్షపతి యూత్ సభ్యులకు మేరకు రూ.40 వేల ఆంప్లిఫైర్, 2సౌండ్‌బాక్స్‌లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నా రాజేందర్, రేణిగుంట్ల సదయ్య, నిమ్మల రమేష్, పున్నం పురుషోత్తం రెడ్డి, పూజారి కొమరయ్య, బండారి పైడి, చందనాల సునీల్, రావుల శ్రీనివాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కొండ సురేఖ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-శాయంపేట

మంత్రి కొండా సురేఖ బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని, బేషరతుగా మంత్రి సురేఖ క్షమాపణ చెప్పాలని బిఆర్‌ఎస్వి నాయకులు కొమ్ముల శివ, మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ పొడిశెట్టి గణేష్, గాజే రాజేందర్, రమేష్, అశోక్, వీరయ్య, వెంకట్, రాజిరెడ్డి, క్రాంతిలు శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు.

నాలుగు కొలువుల రవీందర్ యువతకు ఆదర్శం

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని అంబాలకు చెందిన మెట్టుపల్లి రవీందర్ భద్రాచలం మైనారిటీ గురుకుల కళాశాల బాలురు -1 లో సివిక్స్ లెక్చరర్ గా పనిచేస్తునే గత గురుకుల ఫలితాలలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించాడు. ప్రస్తుతం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో రవీందర్ సాంఘిక శాస్త్ర విభాగంలో ఎస్ఏ ఉద్యోగం పొందాడు. ఒకే సారి నాలుగు ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవడంపట్లహర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ భూపాలపల్లి రోడ్డులో పాత పోస్టుమార్టం 10గుంటల ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ స్థలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అప్పర్‌ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు టెండర్ ప్రక్రియతో బిల్డింగ్ పనులను ప్రారంభించి సకాలంలో పూర్తిచేసేలా అధికారులు చొరవచూపాలన్నారు. ప్రభుత్వ స్థలాలు పట్టణంలో ఎక్కడ ఉన్నాయో వాటికి హద్దులు నిర్ణయించాలని ఆదేశించడంతో ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహశీల్దార్ వెంకటభాస్కర్‌లు భూపాలపల్లి రోడ్ పాత పోస్టుమార్టం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి రికార్డులను అందజేస్తూ ఆ స్థలాల గురించి కలెక్టర్‌కు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గౌతమ్ చౌహన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే సమగ్రంగా చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందాలనే లక్ష్యంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ప్రభుత్వం అధికారికంగా ఫ్యామిలీ డిజిటల్ సర్వేపైలట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి కుటుంబ వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న క్రమంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా అధికారులు నమోదు చేస్తున్న కుటుంబ వివరాల తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబితాలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాల ప్రింట్ తీసుకొని అధికారులు వీటి ప్రకారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులో చనిపోయిన వారి వివరాలను తీసివేస్తూ, కుటుంబంలో జన్మించిన, కొత్తగా వచ్చిన వారి వివరాలను చేర్చడంతో పాటు కొత్తగా మారిన కుటుంబ వివరాలను సైతం సక్రమంగా అమలుపరి చేలా నమోదు చేయా లన్నారు. సర్వేలో తప్పొప్పులు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బంది పనితీరును పరిశీలించాలన్నారు. కుటుంబంలో మహిళను కుటుంబ పెద్దగా పరిగణించి ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతాయని అన్నారు. ఆదేవిధంగా ఇండ్లకు తాళం వేసి ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు వచ్చేవరకు అధికారులు, సిబ్బంది వెయిట్ చేసి వారి వివరాలను నమోదు చేసుకోవాలని, ఆవార్డులో సర్వే జరుగుతున్న సమయంలో ఏదో ఒకచోట ఉండి వారు వచ్చేవరకు సర్వే చేసి వారికి సంబంధించిన వివరాలను సైతం నమోదు చేయాల్సిన ఆవశ్యకత ఉంటుందని అన్నారు. సర్వే జరుగుతున్న క్రమంలో అందుబాటులో లేనివారు సర్వే చేసే ప్రదేశంకు వచ్చి వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ డిజిటల్ కార్డు సర్వే ప్రాజెక్టులో అధికారులు, సిబ్బంది విధుల పట్ల అలసత్యం, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి, తహశీల్దారు వెంకట భాస్కర్, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, వార్డు కౌన్సిలర్ సారయ్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని సర్వాపూర్ గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ సర్వే రెండవ రోజు శుక్రవారం నిర్వహించారు. ఈ సర్వేలో మూడు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. టీంలీడర్లు ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డిలు టీంకు ఐదుగురు చొప్పున సర్వేచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావ్య, విద్యాసాగర్, సర్వే సిబ్బంది శంకర్, ఆరోగ్యం, కారోబార్ నాగరాజు, శంకర్, రేషన్ డీలర్ సుమలత, అంగన్వాడీ టీచర్స్ కల్పన, కమ్రోన్, అరుణ, ఆశ వర్కర్ లీల పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి : నాయిని

నవతెలంగాణ-నయీంనగర్

రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నుండి వందశాతం సబ్సిడీపై వచ్చిన చేపపిల్లలను వడ్డేపల్లి చెరువులో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి రాయితీ చేపపిల్లలను అధికారులు, మత్స్యకారుల సమక్షంలో చెరువులోకి విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో 700పైగా చెరువులు ఉండేవని, ఈసారి 811 చెరువుల్లో ప్రభుత్వం వందశాతం రాయితీపై చేప పిల్లలను విడుదల చేస్తుందన్నారు. వడ్డేపల్లి సహా హనుమకొండలోని నాలుగు చెరువుల్లో 4.5 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా 50శాతం చేపపిల్లలు ప్రభుత్వం నుండి రాయితీగా వచ్చాయని, మిగతా 50 శాతం అక్టోబర్ నెలలోనే పూర్తిస్థాయిలో ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. మత్స్యకారులకు ప్రమాద బీమా కింద రూ.5లక్షలు ప్రభుత్వం వర్తింపజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మత్స్యశాఖ అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్, జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మల్లేశం, జిల్లా మత్స్య అధికారి నాగమణి, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు , స్థానిక మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ : బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-ఐనవోలు

దేశంలో మూడవసారి బీజేపీ పార్టీ అధికారంలోకి రావడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశమంతా అల్లకల్లోలం అవుతుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ఆందోళన వ్యక్తం చేశారు. ములకలగూడెం గ్రామ సిపిఎంపార్టీ మహాసభకు మాజీ సర్పంచి బండి పర్వతాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకుల గుండెకారి మహేందర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతము ప్రకారం మతాల మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి ఉండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈరెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడిందని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బీజేపీ నేతలు ఆటలు ఆడుతున్నారని వారు ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని ప్రజల్లోకి వెళ్ళాలని కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.కాడ బోయిన లింగయ్య మాట్లాడుతూ ఐనవోలు నుండి నందనం మీదిగా వర్ధన్నపేటకు వెళ్లే ఆకేరు వాగు పై నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు వెంటనే అందజేయాలని. కుటుంబంలో ప్రజాపాలన దరఖాస్తు ఎవరు చేసుకున్న ఆ స్కీము అందరికీ వర్తించాలి. అలాకాకుండా భార్య పేరుతో దరఖాస్తు చేసుకుంటే భర్త పేరుతో గ్యాస్ ఉన్న గహజ్యోతి వర్తించదని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని లింగయ్య ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. నూతన కార్యదర్శి జక్కుల గోపి ఎన్నిక. సిపిఎం పార్టీ ములకలగూడెం గ్రామ నూతన కార్యదర్శి జక్కుల గోపినీ ఏకగ్రీవంగా మహాసభ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుండెకారి మహేందర్, కందుల చాందయ్య, వర్కాల్ గోపాలరావు, బైకాని సంపత్, గుండెకారి చిన్న మహేందర్, కమల, బాబురావు, గిరక వెంకన్న, విజయ, ఝాన్సీ ప్రశాంత్, సైలాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ అన్నారు. శుక్రవారం 46వ డివిజన్‌లోని మడికొండ నగర పంచాయతీ కార్యాలయంలో కార్పొరేటర్ మునిగాల సరోజన అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మూడు నెలల శిక్షణ కాలంలో మహిళలకు మగ్గం వర్క్, కంప్యూటర్, పురుషులకు వృత్తిపరమైన శిక్షణ అందిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, శంకరయ్య పాలడుగు సురేందర్‌లు పాల్గొన్నారు.

'ఏకశిల'లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని ఏకశిలా జూనియర్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు, బంతి, చామంతి, గునుగు, గోరంటతో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరుతిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ పండుగలు మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవన్నారు. మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందుతరం కూడా తెలియాలంటే కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.స్వప్న జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకై ముందుకు సాగాలి

సాయి శివాని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.వేణుగోపాల్ గౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు లక్ష్యసాధనకై ముందుకు సాగాలని సాయి శివాని జూనియర్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.వేణు గోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం బీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సాయిశివాని జూనియర్ కళాశాల 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి. వేణుగోపాలగౌడ్ మాట్లాడుతూ కళాశాలను 2016 స్థాపించి గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రతీసంవత్సరం రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడంతోపాటు విద్యార్థులకు నీట్, జెఈఈ, మెయిన్స్ లాంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి గ్రామీణ విద్యార్థులు సైతం మెడికల్ సీట్లు, జాతీయ ఇన్స్టిట్యూషన్లలో ఇంజనీరింగ్ సీట్లు సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.అనంతరం కళాశాల నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారిని తయారు చేసిన అధ్యాపకులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జి. కుచేలుడు, కనకరాజు, ఇంద్రసేనారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, విద్యాసాగర్, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తిని చేపట్టడం అదృష్టంగా భావించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అదృష్టంగా భావించి అందరూ మన్ననలను పొందాలని హసన్ పర్తి టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు మాటే రవీందర్ అన్నారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో స్థానిక టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 19వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వేల్పుల ఓదేలు, అవార్డు గ్రహీతలు ఎస్ రాజేశ్వరి,ఆర్ కిరణ్ కుమార్ పదోన్నతుల పొందిన చిదర రఘువీర్,ఎస్ పార్థసారథిలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

రాజ్యాంగ రక్షణకు కేవీపీఎస్ మరో పోరాటం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాజ్యాంగ పరిరక్షణకు కేవీపీఎస్ మరోపోరాటం చేస్తుందని కేవీపీఎస్ వ్యవస్థాపక సభ్యులు, జిల్లా నాయకులు కారు ఉపేందర్ అన్నారు. కేవీపీఎస్ ఏర్పడి 26 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు గడ్డంఅశోక్ జెండా ఆవిష్కరించి, అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపేందర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమాన త్వం, కులనిర్మూలన లక్ష్యాలుగా 1998 అక్టోబర్ 2న ఏర్పడిన కేవీపీఎస్ అనేక రాజీలేని పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకారహత్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గాలకే ఖర్చు చేయాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, దళితులపై జరుగుతున్న అనేక రకాల వివక్షతలపై నాటి నుండి నేటి వరకు సామాజిక ఉద్యమ సారధిగా కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, మండల నాయకులు ఆకునూరి విజయ్, పోలెపాక రాజు, మిట్టపల్లి రాజమణి, కుడి సామి, రాజాసింగ్, ప్రజా సంఘాల నాయకులు జంపాల రమేష్, రామంచసారంగపాణి పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ



నవతెలంగాణ-నయీంనగర్

డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట ప్రకారం లైసెన్సు లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అందించారు. ట్రైసిటీ పరిధిలోని ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొద్దిరోజుల క్రితం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాల్సిందిగా ఆటో డ్రైవర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకరావడంతో, లైసెన్సులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా లైసెన్స్‌లు లేని 35మంది ఆటో డ్రైవర్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం లర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు.ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేయడంలో కృషిచేసిన ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎస్ఐ ఉమాకాంత్, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయకూడదు



నవతెలంగాణ-ధర్మసాగర్

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చేయకూడదని రాష్ట్ర వైద్యాధికారి హైమావతి అన్నారు. గురువారం స్థానిక ఎహెచ్‌సీని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, హ్యూమన్ రిసోర్స్ , డ్రగ్ నిల్వల పరిస్థితి, ఆస్పత్రి విధుల నిర్వహణ, వాటి నివేదికలను పరిశీలించారు. డెలివరీ,ఔట్ పేషెంట్లు, రోజువారీగా బాధితులు ఎంతమంది వస్తున్నారని, ల్యాబ్ పరీక్షలను, పిల్లలకు సంబంధించిన ఇమ్యునేషన్ టీకాలను, గర్భవతుల టిటిల పనితీరులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని స్థానిక మెడికల్ ఆఫీసర్ గోపీనాథ్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం అండ్‌ఎంహెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రాజ్‌కుమార్, హెల్త్ సూపర్వైజర్‌లు రామ్మోహన్‌రావు, సులోచన, యూడిసి రాధిక, స్టాఫ్ నర్సులు స్వర్ణ, కామేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ నగేష్, ఫార్మసిస్ట్ శ్రీకాంత్, హెల్త్ అసిస్టెన్స్ కృష్ణ మూర్తి, ప్రకాష్, కరుణాకర్, విద్యాపతి, ఏఎన్ఎంలు ప్రశాంతి, సుజాత, అరుణ, హెల్త్ సిబ్బంది సబ్ సెంటర్ల అంగన్వాడి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఆదర్శ లా కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండలోని ప్రెస్‌క్లబ్ పక్కన ఉన్న ఆదర్శ లా కాలేజీలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి కూడలిలో అందరూ ఒకచోట చేరి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఆదర్శ లా కాలేజ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆదర్శ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపకులు కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతీసారిలాగానే ఈసారి కూడా బతుకమ్మ వేడుకల్లో తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి 9వ రోజు సద్దుల బతుకమ్మ రోజున ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను నిమజ్జనం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ లా కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కిట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణతో పాటు యావత్ దేశమంతా ప్రకృతి, ఐక్యత, స్త్రీబలాన్ని చాటుతున్న ప్రకృతి వర్ణాలను సంబరాలు చేసుకుంటున్నామన్నారు. కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో విద్యార్థులు తమ కిట్స్ పూలను డిజైన్ చేసి అలంకరించిన మాతా బతుకమ్మను తీసుకువచ్చారు.శారీరక ధృఢత్వాన్ని పొందడం యువత భారత దేశంలో ఆరోగ్యవంతమైన పౌరులుగా మారడానికి పండుగ చాలా అవసరం. ఈ కార్యక్రమంలో అందరు డీన్‌లు, అందరు హెడ్‌లు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్ ఎం.నరసింహారావు, ఫ్యాకల్టీ ఇంచార్జిలు పిఎస్ఎస్.మూర్తి, సిహెచ్..శ్రీదేవి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు, ఎండీఎఫ్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు హెచ్ శ్రీగౌరి జాహ్నవి, ఎం.సాకేత్, పీఎంసీ ప్రధాన కార్యదర్శి రక్షిత్ శర్మ, ఎగ్జిక్యూటివ్ విద్యార్థి సంఘం సభ్యులు రాహుల్, సోమ స్నేహ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్ఓ, డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్, వైద్య, పోలీసు, న్యాయ సహాయాలతో పాటు, తాత్కాలిక వసతి అందిస్తున్నామని సఖి కేంద్రం అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేసు వర్కర్ హరిత సూచించారు.మండలంలోని పత్తిపాకలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఇందులో 5రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అత్యవసర సమయంలో 181 టోల్ ఫ్రీ నెంబర్, 0870 - 2452112 కు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందాలని సూచించారు.

నవతెలంగాణ 3

జయశంకర్ భూపాలపల్లి

శనివారం అక్టోబర్ 05, 2024

నేటితో డీఎస్సీ-2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ముగింపు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఎస్సీ-2024 నియామక మైన అభ్యర్థులలో ఎస్టీటీ కేటగిరీలో 393 మందిని పిలువగా శుక్రవారం 338మంది అభ్యర్థుల సర్టిఫికెట్‌లను పరిశీలించినట్లు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన నేడు సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎస్ఏ, మిగిలిన కేటగిరిలో 188 మంది అభ్యర్థులకు గాను 154మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించినట్లు చెప్పారు. మిగిలిన అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

జిల్లా వైద్యాధికారి మధుసూదన్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు ఆయా గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలదించాలని భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ సూచించారు. శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాడిచెర్ల ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు, ఉప కేంద్రాల్లో సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. సమయ పాలన పాటించని వైద్య సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మధ్యలో గుండె పోటుతో మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో 50 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ లిపిడ్ ప్రొఫైల్ ద్వారా వారి శరీరంలో కొవ్వు శాతాన్ని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రోజువారీ రిజిస్టర్, ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి కొమురయ్య, వైద్యాధికారి శ్రీదేవి, పిఓ ప్రమోద్, డీపీఓ చిరంజీవి, డీడీఎం మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలామృతం ప్యాకెట్లు పంపిణీ

కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పిల్లలకు పోష్టిక ఆహారం అందించడం కోసం బాలామృతం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ 16 వవార్డ్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అంగన్‌వాడీ సెంటర్లలో బాలామృతం ప్యాకెట్లను అంగన్‌వాడీ సూపర్వైజర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉండడానికి బాలామృతం దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు క్రీడలు

ఏరియా జీఎం హుస్సేన్



నవతెలంగాణ -కోల్ బెల్ట్

క్రీడలు క్రమశిక్షణకు మారుపేరు అని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఆర్ జి త్రీ, భూపాలపల్లి ఏరియాల మధ్యన జరిగిన ప్రాంతీయ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలను హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడాకారులంతా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఆర్ జి త్రీ , భూపాలపల్లి ఏరియాల మధ్య జరిగిన కబడ్డీ పోటీలలో భూపాలపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, గౌరవ క్రీడల కార్యదర్శి శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు తనిఖీ చేశారు. ప్రధానంగా సిబ్బంది పనితీరు, పోలిస్‌స్టేషన్ సంబంధించిన రికార్డులను, డయల్ 100 పనితీరు, వర్టికల్స్ పనితీరు, కోర్టు ప్రాసెసింగ్ గురించీ అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మెరుగైన పోలిసింగ్ అందించడానికి కావాల్సిన సలహా సూచనలను చేశారు. పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. డయల్ 100కు వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పబ్లిక్‌తో మాట్లాడేటప్పుడు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ డి మల్లేష్, ఎస్సై రేఖ అశోక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాదేవపూర్ పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఎస్ఐ కె పవన్‌కుమార్ ఆధ్వర్యంలో మాహా దేవ్ పూర్ సెంటర్ వద్ద శుక్రవారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. వాహనాల పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పత్రాలు సరిగా లేని వారికి చలానా విధించారు. ఇందులో మహాదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్, సివిల్ ఫోర్స్, టీజీఎస్‌పి, డిస్ట్రిక్ట్ పార్టీ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా ఇసుక తరలింపు.. ట్రాక్టర్లు పట్టివేత : ఎస్ఐ నరేశ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు. ఎస్ఐ పూర్తి కథనం ప్రకారం తాడిచెర్లలోని దేశభందం మానేరు నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా కొద్దీ రోజుల నుంచి చేస్తున్నట్లు సమాచారం మేరకు శుక్రవారం మాటువేశారు. కిషన్ రావు పల్లి అటవీ ప్రాంతంలో భూపాలపల్లి మండలం ఖాసింపల్లి గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్స్ పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా మానేరు, వాగుల్లో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధాన్యం దిగుబడి అంచనా మేరకు కొనుగోళ్లకు సిద్ధం కావాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

నవతెలంగాణ-భూపాలపల్లి



ధాన్యం దిగుబడి అంచనా మేరకు కొనుగోళ్లకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో వ్యవసాయ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార పరిశ్రమలు, డీఆర్డీఏ శాఖల అధికారులతో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, కొనుగోలు కేంద్రాలల్లో సౌకర్యాలు కల్పన, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణా తరగతులు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105650 ఎకరాల్లో వరి సాగు జరిగిందని దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దాన్యం వచ్చే అవకాశం ఉందని అన్నారు. అంచనా మేరకు 300 కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరి కోతలు ప్రారంభాన్ని బట్టి కోనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఏడాది వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి ధాన్యం చేతికి రావడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ కొనుగోళ్లపై అధికారులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఇందుకోసం అవసర మైన గన్నీసంచులు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు టార్పా లిన్లు, తేమ నిర్ధారణ యంత్రాలకు ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ డీఎంను ఆదేశించారు. గత సంవత్సరం ఏఏ కేంద్రాల్లో దాన్యం ఎక్కువగా వచ్చిందో అంచనా ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు ముందుగానే శిక్షణా తరగతులు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్న ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించినందున సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రత్యేకంగా నంబర్లు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డీఎం రాములు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ డీఎం కనక శేఖర్, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ రెడ్డి, డీఆర్డీఏ డీపీఎం రవి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే...

ఉచిత చేప పిల్లలుపంపిణీ
మంత్రి సీతక్క
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,
బిఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్
మెట్టు సాయికుమార్
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-గణపురం

మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ఉచిత చేపపిల్లలు పంపిణీ చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చేపపిల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 100శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గణపసముద్రం రిజర్వాయర్‌లో 14.19లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసినట్టు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో మత్స్యకార సహకార సంఘాల అన్ని సొసైటీలుకు చెరువులకు కుంటలకు ప్రభుత్వం ద్వారా వచ్చే చేప పిల్లలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఏటా అక్టోబర్‌లో చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని గతంలో చెరువులలో పంపిణీ చేసిన దానికంటే మిన్నగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పంపిణీ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు. హైదరాబాదు లాంటి మహానగరంలో ఇప్పటికే ఆక్రమిత చెరువులు, కుం టలపై హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ జరుగుతుందన్న విషయం గుర్తు చేశారు. ప్రజలందరూ సహకరిస్తే చెరువులు, కుంటలు తిరిగి పునర్ వైభవం తీసుకొస్తామన్నారు. చేప పిల్లల పెంపకానికి ఉత్సాహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. మత్స్యకార సొసైటీ సభ్యులు కూడా చెరువుల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీలో ఎంతో అవినీతి జరిగిందన్నారు. చేప పిల్లలు ఎదగక మచ్చ కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నాణ్యత గల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి అవినాష్, గణప సముద్రం చైర్మన్ మల్లెవెని రాజు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ సొసైటీ ప్రధానకార్యదర్శి కొంతం గణపతి, ఉపాధ్యక్షులు గుండ్ల రాజు, సొసైటీ డైరెక్టర్స్ మల్లవేణి ఉప్పలయ్య, గుళ్ల రాజ్‌కుమార్, పల్లవేణి కృష్ణంరాజ్. మునిగాల రమేష్, శ్రీను, రఘు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



- **బంగారం సహా నగదు రూ.70 వేలు దగ్ధం**

నవతెలంగాణ-రేగొండ



మండల పరిధి కొడవటంచ గ్రామంలో గిరుగుల పాణీకి చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సునీత పాణి దంపతులు ఇద్దరు తన వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంట్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు దగ్ధమైంది. విష యం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ శ్వేతారావు సంఘటన స్థలాన్ని సంద ర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంట్లోనీ ఫర్నిచర్ నిత్యవసర సరుకు లతో పాటు నగదు రూ.70 వేలు, తులం బంగారం, ఫ్రిడ్జి,కూలర్, టేకు కలపతో నిర్మించిన దర్వాజాలు, కిటికీలు దగ్ధమయ్యాయి. కట్టుబట్టలతో భార్య భర్తలు ఇద్దరు పిల్లలు ఉండిపోయారని గ్రామస్తులు బాధితులు తాహసిల్దార్‌కు ఫి ర్యాదు చేశారు. దీంతో ఆయన బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. నష్ట వివరాలు ప్రభుత్వానికి అందజేసి ఆదుకునేందుకు కృషి చేస్తామని శ్వేత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జూపాక నరేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గడ్డం శ్రీకాంత్ , డీలర్ శ్రీను తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తయారు చేస్తాం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అభివద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 14, 17, 29, 23, 25 వార్డు జంగేడు, సుభాష్ కాలనీ, రాజీవ్ నగర్, కారల్ మార్క్స్ కాలనీల్లో టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ - 4 రూ.139 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీతోపాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏఈ మానస, కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, శిరిప అనిల్, మేకల రజిత, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రేగొండ

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయలైన సంఘటన శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన రాజు తన భార్యను తీసుకొని పరకాలకు పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. వెనుక నుండి పరకాల వైపు వెళ్తున్న మినీ డీసీఎం వ్యాన్ చెక్‌పోస్ట్ వద్ద, రాజు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపై పడడంతో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న రేగొండ ఎస్సై సందీప్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం రాజును పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కేటీపీపీ ముందు నల్ల బ్యాడ్జీలతో ఇంజినీర్ల నిరసన

నవతెలంగాణ-గణపురం



రామగుండం థర్మల్ ప్లాంటు లో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంజనీర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ, వాణిజ్య వినియోగ దారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఇంజినీర్లందరూ కృషి చేస్తామన్నారు. టీజీ జెన్కో, సింగరేణి ఆధ్వర్యంలో జాయింట్ వెంచర్ గా 1x800 మెగావాట్ల ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీ జెన్కో ద్వారానే రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ (1x800) నిర్మించాలని కోరారు. పాల్వంచ పాత ప్లాంట్ స్థానంలో 1x800 మెగావాట్ల పవర్ ప్లాంట్, కెటిపిపి (స్టేజ్ 3) 1x800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోలిస్ కారు, బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చిట్యాల



పోలీసు వాహనం (ఇన్నోవా) టూ వీలర్ బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో పోలిస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిమెళ్ళ పెల్లి గ్రామానికి చెందిన ముప్పాల లక్ష్మి తన భర్త నరసయ్య ద్విచక్ర వాహనంపై చిట్యాల నుండి గరిమెళ్ళపెల్లికి వెళుతున్నాడు. ఈ క్రమంలో చిట్యాల సీఐ వాహనం నైన్‌పాకకు వెళుతున్న క్రమంలో రెండు వాహనాలు ఢీకొని ముప్పాళ్ల లక్ష్మికి కాళ్ళు విరిగాయి. ఆమె భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో సీఐ మల్లేష్ యాదవ్ కూడా స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. హుటా హుటిన మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రికి తరలించి చికిత్స అం దిస్తున్నట్లు పేర్కొన్నారు.

జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా..

- **బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్**

నవతెలంగాణ-భూపాలపల్లి



జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహద పడుతుందని బార్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో అండర్-14 బాలబాలికలకు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యతపై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శారీరక దఢత్వాన్ని అందిస్తుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగ అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా చెడు అలవాట్లతో పాటు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. త్వరలోనే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా సాధనకు సిద్ధమవుతున్నామని తెలిపారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, బడితల రమేష్, శేఖర్ నాని, తోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం టేకుమట్ల అధ్యక్షులుగా పోలు రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ - టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో టేకుమట్ల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులుగా కార్మికుల సమక్షంలో పోలు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మచ్చ గిరి సారయ్యను ఎన్నుకున్నారు. పోలు రమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులంతా స్వశక్తితో ముందుకు సాగాలని అన్నారు. అందుకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దూడం రాములు, బొద్దుల రాజు, కోమాకుల చిరంజీవి, హనుమంతు, పలివీణ సంపత్, పెంట వేణు, ఎనగంటి రాజేందర్, బైరి రాజు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చిట్యాల మండల అధ్యక్షులుగా అల్లం రవీందర్

నవతెలంగాణ-చిట్యాల





బీఆర్ఎస్ చిట్యాల మండల నూతన అధ్యక్షులుగా అల్లం రవీందర్‌ను నియమించినట్లు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, గండ్ర వెంకటరమణరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్రజ్యోతి శుక్రవారం ప్రకటించారు. గత కొంత కాలంగా మండల అధ్యక్షులు లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలు పట్ల కార్య కర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మండల కేంద్రానికి చెందిన అల్లం రవీందర్‌ను మండల అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అల్లం రవీందర్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో తనకు మండల అధ్యక్షులు పదవి కట్టబెట్టినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక మంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతికుమార్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు మడికొండ రవీందర్రావు, కర్రె అశోక్‌రెడ్డి, తౌటమ్ నవీన్, దుడ్డ శంకర్, పంద్రాల వీరస్వామి, పిట్ట సురేష్, రమణాచారి పుట్టపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల అమలులో ప్రభుత్వం విఫలం

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య



నవతెలంగాణ-బచ్చన్నపేట

మహిళలు పోరాడి సాధించుకున్న హక్కుల్ని చట్టాల్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలకి చిత్తశుద్ధి లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య విమర్శించారు. మండల కేంద్రంలోని ఆర్అండ్బి అతిథిగృహంలో తాడూరి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన ఐద్వా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అహల్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాన్నారు. నిందితుల పక్షాన బీజేపీ మంత్రులు, ఎంపీలు ర్యాలీలుతీయడం సిగ్గుచేటన్నారు. డ్రగ్స్, మద్యం విచ్చలవిడిగా అందుబాటులో ఉండడంవల్ల అత్యాచారాలు జరగడానికి మద్యం కారణం అవుతుందన్న మద్యాన్ని అరికట్టి మహిళా చట్టాలని పకడ్బందీగా అమలు చేస్తూ మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలు స్వేచ్ఛ ,సమానత్వం కోసం హక్కులకోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

అనంతరం 23 మందితో నూతన మండలకమిటీ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా మానేపల్లి నిర్మల, అధ్యక్షులుగా జంధ్యాల కావ్య ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా కర్రె మమత గంధమాల నవనీత తాడూరి వెంకటమ్మ, సహాయ కార్యదర్శులుగా పయ్యావుల శ్రీలత, లక్ష్మీ, కల్పన, సుంచు కవితలు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఐద్వా జిల్లాఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాలలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-జనగామ

జనగామ మున్సిపాలిటీ పరిధిలో నాలాలపైన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపిలు డిమాండ్ చేశారు. ఏ మేరకు శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీపీఐ(ఎం)పట్టణకమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాళాలపై గోడలు, ఇల్లు అక్రమంగా నిర్మించుకున్నారని వీటిని వెంటనే తొలగించాలన్నారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలో మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్నమోరీలపైన అక్రమ నిర్మాణాలను వ్యాపారవాణిజ్య సంస్థలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా సూర్యాపేట రోడ్డుకు ఎస్ఎస్ఎస్ వైన్‌షాప్ యాజమాన్యం అక్రమంగా మోరిపైన అడ్డంగా నిర్మించిన సిగరెట్ పాన్ డబ్బా దుకాణం ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. ఇలాంటి నిర్మాణాలు పట్టణంలో అనేకం ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

గణేష్ టౌన్‌షిప్‌ను సందర్శించిన డీపీఓ

నవతెలంగాణ-లింగాలఘణపురం



జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప ఎంపిఓ రఘు రామకృష్ణతో కలిసి శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారులోని గణేష్ టౌన్ షిప్‌ను సందర్శించారు. రెండు రోజుల క్రితం కాలనీవాసులు కలెక్టరేట్లో డీపీఓ కార్యాలయంలో కలిసి ఆహ్వానించగా కాలనీలో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వచ్చారు. కాలనీలోని వీధుల్లో పర్యటించారు. మిషన్ భగీరథ నీటిని కాలనీలో సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య సమస్యను తొలగించాలని, మురికి కాల్వలను నిర్మించాలని కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జే.సుధీర్ రెడ్డి, నాయిని శ్రీకాంత్, కుర్రెముల లక్ష్మణ్‌గౌడ్, బూరుగు శ్రీనివాస్‌గౌడ్, నలుసాని తిరుపతిరెడ్డి, ఆర్.ఉపేందర్ బాబు, వేముల వెంకన్న గౌడ్, వేముల రాజు గౌడ్, మారగోని సిద్ధయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశ కి చేరుకున్న డిజిటల్ సర్వే

కష్టపడుతున్న అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వరిస్తున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పెద్దతండా వై లో నిర్వహిస్తోన్న డిజిటల్ హెల్త్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి 7 వరకు జరిగే ఈ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి, ఆయా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, సరైన విధంగా నమోదు చేయాలని సూచించగా, అధికారులు సమర్ధవంతంగా, బాధ్యతయుతంగా చేస్తున్నారన్నారు. ఈ సర్వే కోసం క్షేత్రస్థాయిలో నోడల్ అధికారులను, సమన్వయ అధికారులను, వివిధ శాఖల అధికారులతో బందాలను కలెక్టర్ నియమించామన్నారు. మేరకు జనగామకు సంబంధించి జనగాం మండలంలోని పెద్ద తండా.వై పరిధిలో 138 కుటుంబాలను, మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే 24వ వార్డులోని పాత బీట్ బజారు, కుర్మ వాడ, నాగులకుంటలోని 423 కుటుంబాలను, అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లిలో 196, మాధారంగ్రామంలో 178 కుటుంబాలు, అదే విధంగా పాలకుర్తికి సంబంధించి పాలకుర్తి మండలంలోని రాఘవాపురం గ్రామంలోని 165 కుటుంబాల్లో సర్వే తుదిదశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వే వివరాలు నమోదు అయ్యాయా ? లేదా అని ప్రతీ కుటుంబ వివరాలను ఒకటికి.. రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు.

ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నమోదు వివరాలు పక్కాగా ఉన్న తర్వాత నే పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వేను ఎంత బాధ్యతగా వేగవంతం గా చేస్తున్నారో అదే విధంగా ఎంపిక చేసిన ప్రతీ కుటుంబం వివరాలను కూడా అంతేబాధ్యతగా, పక్కాగా చెక్ చేయాలన్నారు. సర్వే కి సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, ప్రజలకు కలెక్టర్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈఓ సరిత, ఎంపీడీఓ సంపత్, సర్వే బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక వీవర్స్ కాలనీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ చేనేత అభివృద్ధి కమీషనర్ డాక్టర్ అరుణ్ కుమార్ శుక్రవారం శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. పీఆర్ఓ పివై.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రంలో 20మంది మహిళలకు చేనేతవృత్తిలో మెళకువలను 45 రోజుల పాటు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు నేర్పించి రోజుకు రూ.300 భృతి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరంలో పాల్గొంటున్న మహిళలను అభినందించారు. చేనేత వృత్తులు కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వాలు చేనేత కార్మికులకు అండగా ఉండాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిబిరం శిక్షకులు కోడం నర్సింహులు, సహాయ శిక్షకులు బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేశ్వర్లు, స్థానికులు బొంతపల్లి నాగరాజు, వంగ యుగేందర్, ఎనగందుల వెంకటేశ్వర్లు, బొంతపల్లి వెంకటేశ్వర్లు, కాముని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్య శ్రామికులు పారిశుద్ధ్య కార్మికులు

స్వచ్ఛతా హీ సేవాలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు మొదటి స్థానం
ముగింపు సందర్భంగా కార్మికులకు ఘన సన్మానం
జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా - 2024 ముగింపు కార్యక్రమం శుక్రవారం జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులతో మల్టీపర్పస్ వర్కర్‌లకు ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో మల్టీ పర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్ కల్పించడంలో మొదటి స్థానం సంపాదించామన్నారు. క్యాంపులో విధులు నిర్వహించిన ఆశవర్కర్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఉపాధి హామీ పనుల్లో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలన్నారు. అదే విధంగా స్త్రీ నిధి రుణాల రికవరీకి సంబంధించి 3 కోట్లు వసూలు చేశారని, మిగతా 13 కోట్ల రికవరీ కూడా పూర్తి చేయాలన్నారు. తద్వారా మరిన్ని రుణాలు మహిళలకు అందజేయగలమని, రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీనిధి రుణాల వసూలులో టాప్ పదవ స్థానంలో ఉన్నామన్నారు. ఇందుకు సహకరించిన ఏపీఎంలు, సీసీలను అభినందించారు. అదే విధంగా వచ్చే మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన మండలాల రెవెన్యూ అధికారులను, పంచాయతీ కార్యదర్శులను ఎంపిక చేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

మహిళా శక్తి పథకంలో రాష్ట్రం లో మన జిల్లా టాప్ నాలుగవ స్థానంలో ఉ



న్నామని, ఇప్పటివరకు రుణాల రికవరీ ప్రక్రియలో 60 శాతం పూర్తి చేశామని, త్వరలో వందశాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామాలను ఆరోగ్యవంతంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. పతీ మండలానికి అయిదుగురు చొప్పున మొత్తం 60 మంది మల్టీపర్పస్ వర్కర్ లను ఎంపిక చేసి, సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే స్త్రీ నిధి రుణాల రికవరీకి కృషి చేసిన వీఓలు, ఏపీఎంలను సన్మానించారు. వృథాగా పారవేసే పదార్థాల నుంచి అందమైన, ఇంట్లో అలంకరణకు ఉపయోగించే వస్తువులుగా తీర్చిదిద్దినందుకు మొదటి బహుమతి కేజీబీవీ నర్మెట, రెండవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ దేవరుప్పుల, తతీయ బహుమతి కేజీబీవీ బచ్చనపేట విద్యార్థులు గెలుపొందారు.

ఈ ముగింపు కార్యక్రమంలో వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సరిత, డీపీవో స్వరూప, డిఆర్డీఓ పీడీ వసంత, డిఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, ఎస్బీఎం కో-ఆర్డినేటర్ కరుణాకర్, ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీజేపీ అంటేనే దళిత, రైతు, రాష్ట్ర వ్యతిరేక పార్టీ

- మూసీ పట్ల ప్రతిపక్ష పార్టీల తీరు దుర్మార్గం
- నియోజకవర్గంలో 4నెలల్లో రూ.10కోట్ల చేయూత
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

భారతీయ జనతా పార్టీ అంటేనే.. దళిత వ్యతిరేక పార్టీ... రైతు వ్యతిరేక పార్టీ.. తెలంగాణ వ్యతిరేక పార్టీయని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కవలం ప్రజలను మోసగించడానికి బీజేపీ డ్రామాలే చేస్తుందే..తప్ప.. మరొకటి కాదని, ఆనాయకులు చేస్తున్న పోరాటాలు, ధర్నాలు సిగ్గు చేటన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఏ ఎజెండా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను అడ్డుకుంటూ, తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ప్రజలు గమనించాలన్నారు. దేశంలో ఎక్కడా కూడా 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన ఉదాహరణలు ఎక్కడ లేవన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతం వాసులు దాదాపు వేయిమంది స్వచ్ఛందంగా ఖాళీ చేశారని, ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇండ్లను వారికి కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపట్ల ప్రేమను శంకించాల్సిన అవసరం లేదని, పేదల ఓట్లతోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వారి పొట్టగొట్టే ప్రయత్నం, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయదని స్పష్టతనిచ్చారు.

నాలుగు నెలల్లో రూ. 10కోట్ల ఆర్థిక చేయూత

గడిచిన నాలుగు నెలల కాలంలో నియోజక వర్గ పరిధిలోని జాఫర్ ఘడ్, లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, వేలేరు, ధర్మసాగర్, చిల్పూర్, స్టేషన్



ఘనపూర్ ప్రాంతాల్లో సుమారు వెయ్యిమంది ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి ఎల్ఓసి రూపకంగా రాష్ట్ర ప్రభుత్వపరంగా రూ.10 కోట్ల ఆర్థిక సాయం అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై ఎంత చిత్తశుద్ధితో ఉన్నదనే దానికి నిదర్శనమన్నారు

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోకు కట్టుబడి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈదసరాలోపు ప్రజలందరికీ డిజిటల్ గుర్తింపు కార్డు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన మార్గదర్శకాలను జీవో రూపకంగా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మాత్రం రూ. 5లక్షల ఆర్థికసాయం, 3దశల్లో ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, మంచాల ఎల్లయ్య, ఇనుగాల వెంకటరెడ్డి, నీల గట్టయ్య, స్వామి నాయక్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, పుల్లూరి శివకుమార్, గడ్డమీది సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు రజాక్ యాదవ్, వెంకటస్వామి, నాగరబోయిన శ్రీరాములు, కొలిపాక సతీష్ పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఇండస్ట్రీ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీలో బీడీ కార్మికులకు ఇండస్ట్రీ ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించాలి అని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ పట్టణంలోని రివర్స్ కాలనీ లో 11, 12 వార్డులో శాఖ మహాసభ రాపోలు రజిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జోగు ప్రకా పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలోని 11 12 వార్డులలో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. కార్మికులు వారు పని చేస్తున్న కంపెనీలలో ఉద్యోగ భద్రత లేక కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు అన్నారు. జనగామ పట్టణంలో బీడీ కార్మికులు చాలామంది ఉన్నారు అని తెలిపారు.వీరి కోసం బీడీ కార్మిక ఇండస్ట్రీ ఏర్పాటు చేసి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వారికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు. రోజు బీడీ కార్మికురాలు బీడీలు చేస్తుండగా ఎంతోమందికి క్యాన్సర్, వివిధ రోగాలతో బాధపడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తారు. చేసిన పని డబ్బులు దావకానకు తప్ప సంపాదన లేదు అని వారు అన్నారు. కాబట్టి జనగామ



ఎమ్మెల్యే ఆలోచన చేసి ఇండస్ట్రీ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.రి లేకపోతే ప్రజలందరినీ ఐక్యం చేసి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలంటే కమ్యూనిస్టులు బలపడాలని అన్నారు. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ శాఖ సమావేశంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణలింగం, నాయకులు వెంకటేష్, సుధాకర్, మచ్చ వరలక్ష్మి, పుట్ట పద్మ, కొండ లలిత, కామిని అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు. రివర్స్ కాలనీ సిపిఎం వార్డు కార్యదర్శిగా మచ్చ వరలక్ష్మిని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది.

ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్ శ్రేణుల పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దొంతి విజయేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, నాయకులు బిర్రు సోమేశ్వర్, పెనుగొండ రమేష్, బోనగిరి సాగం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న చండీయాగంలో శుక్రవారం చండీ పారాయణం కార్యక్రమాన్ని వేద పండితులు చండి హెూమం తో నిర్వహించారు. గాయాల పాలైన ఝాన్సీ రెడ్డి ఆసుపత్రిలో



త్వరగా కోలుకోవాలని, ప్రజా జీవితంలోకి త్వరగా రావాలని కోరుకున్నారు.

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ శుక్రవారం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో వాన కొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వాన కొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఝాన్సిరెడ్డి త్వరగా కోలుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-తరిగొప్పుల

సీపీఐ(ఎం) బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) గ్రామ మహాసభలు సీనియర్ పార్టీ సభ్యులు చింతల బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డీ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరంప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఈదేశంలో కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం జరగాలన్నారు. అందుకోసం పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ మతోన్మాదాన్ని పెంచిపోషిస్తుందని ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు కార్మికులు వారు పనిచేస్తున్న కంపెనీల్లో ఉద్యోగభద్రత లేక కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించకపోగా దళారీవ్యవస్థతో మోసపోతున్నారన్నారు. గత పదేళ్ల బీజేపీ ప్రభుత్వ పాలనలో మానవహక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛకుభంగం వాటిల్లిందని, కవులు,కళాకారులపై నిర్బంధం పెరిగాయని అన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) వ్యతిరేకంగా నిలిచి పోరాటం చేస్తుందన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలంటే కమ్యూనిస్టులు బలపడాలన్నారు. నిత్యంపేద ప్రజల పక్షాన పోరాటం చేస్తు న్న సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ ఇంచార్జి భూక్యా చందునాయక్, మండల కార్యదర్శి పాండ్యల అంజయ్య, తరిగొప్పుల మల్లేశం, ఎదునూరి నర్సయ్య, మామిడాల రమేష్, అసరి గట్టయ్య కుమార్ మర్రి రవి, చింతల రాజు, మహేందర్, ఆసరి ప్రశాంత్, నందనబోయిన పోషయ్య, పెండ్యాల శ్రీను, పొన్నాల పరుషరాములు, కర్ణాకర్, రాకేష్, రాజు, భాస్కర్, సమయ్య, బాలరాజు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు అధైర్య పడవద్దు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి ప్రమాదశాత్తు గాయాలు కావడంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతుందని ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.చికిత్స పొందుతున్న ఝాన్సీరెడ్డి త్వరలో కోలుకొని ప్రజాజీవితంలోకి వస్తారన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడరాదని ధైర్యంగా ఉండాలని సూచించారు.

తహశీల్దార్‌గా రవీందర్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల తహశీల్దార్‌గా పి.రవీందర్ శుక్రవా రం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా కలెక్ట ర్ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ బదిలీపై లింగాలఘణపురం వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వినయలత కమిషనర్ ఎస్-ఎస్ఎల్ఆర్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.

ఉత్తమ గ్రామపంచాయతీ కార్మికురాలిగా సుశీల

సన్మానించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి



స్వచ్ఛతాహి సేవ 2024, స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో గ్రామాల పరిశుభ్రతలో ప్రతిభను కనబరిచిన పాలకుర్తి గ్రామపంచాయతీ కార్మికురాలు గాదెపాక సుశీలను ఉత్తమ గ్రామపంచాయతీ కార్మికురాలుగా ప్రభుత్వం గుర్తిస్తూ ఉత్తమఅవార్డుతో పాటు శాలు వాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మాట్లా డుతూ ప్రతి గ్రామపంచాయతీ సిబ్బందిసుశీలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్, గూడూరు ,తొర్రూరు, విస్నూరు పంచాయతీ కార్యదర్శులు లింగయ్య, మహేష్ ,వేణు మాధవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తానేదార్ పల్లిలో ఆకుల శ్రీనివాస్, నమిలిగొండ కోల భిక్షపతి, మండల కేంద్రంలో చెట్యూరి బుచ్చమ్మ మరణించగా బాధిత కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఏ సమయంలోనైనా నియోజక వర్గంలోని ప్రజలకు ఆపద వచ్చినా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, రజాక్, కోల హరిక్రిష్ణ, దుంపల పద్మారెడ్డి, మాచర్ల కుమారస్వామి, దుంపల సురేష్ రెడ్డి, మంతెన ఇంద్రారెడ్డి, హరీష్, చుక్క రమేష్, ఆకుల సుదర్శన్, క్రిష్ణంరాజు, గాదె సుధాకర్, మార్క రాజు, రాంచంద్రారెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

జీడి కనకయ్యకు డాక్టరేట్ పురస్కారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండల కేంద్రానికి చెందిన జీడి పోచమ్మ, కొమురయ్యల కుమారుడు జీడి కనకయ్యకు కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పరిపాలన శాస్త్ర పరిశోధక విభాగంలో డాక్టరేట్‌ను కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎస్. నర్సింహాచారి శుక్రవారంప్రకటించారు. 'ఉమెన్ పొలిటికల్ ఎగ్జిక్యూటివ్స్ ఇన్‌పంచాయతీరాజ్ పర్సెప్షన్ అండ్‌పర్ఫామెన్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఏ స్టడీ' అనే పరిశోధనపైన డాక్టర్ టీవీ. సుజాత కుమారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని అందించినందుకు కేయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన జీడి కనకయ్య ఉద్యోగరీత్యా గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర జూని యర్ కళాశాలలో సివిక్స్‌అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

శ్రమకు విజయం బానిస...

నవతెలంగాణ-కొత్తగూడ



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మండలం లోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ వైష్ణవి 156 ర్యాంకు సా ధించి శ్రమకు విజయం బానిస అని నిరూపించింది. నిత్యం కూలి పని చేస్తేనే కుటుంబం గడిచే నిరుపేద కుటుంబానికి చెందిన గుగ్గిల వెంకన్న పుష్ప దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. చాలీ చాలని కారోబార్ జీతంతో కుటుంబాన్ని పోషిస్తూ పిల్లలను చదివించి ప్రయోజకులుగా చేయాలనే లక్ష్యంతో నిత్యం శ్రమిస్తున్నారు. వారి పిల్లలు కూడా కూలి ప నులకు వెళ్లి వచ్చిన డబ్బులతో చదువుల వైపు మొగ్గు చూపారు. రెండవ కూతురైన వైష్ణవి పట్టుదలతో చదివి విజయం సాధించింది. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా కొలువును సాధించడంతో పలువురు అభినందించారు తన విజయం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని వైష్ణవి కోరారు.

అంతర్జాతీయ స్థాయిలో 'జితేందర్‌రెడ్డి'కి రజత పతకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల పరిధి కోరుకొండపల్లి గ్రామ ముద్దు బిడ్డ జితేందర్‌రెడ్డి సిం గపూర్ వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలలో దేశ జట్టు నుండి ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారత్‌కు రజత పతకం సా ధించాడు. పోలీస్ ఉన్నతాధికారిగా సమాజానికి అత్యుత్తమ సేవలు అం దిస్తూ వృత్తిరీత్యా ఎన్నో అవార్డులు కూడా పొందాడు. ఉన్నత విద్యను అభ్య సించి గ్రామ పునర్నిర్మాణంలోనూ దాతృత్వం చూపి గ్రామం పేరును క్రీడా రంగాల్లో అంతర్జాతీయ శిఖరాలకు తీసుకెళ్లాడు. ఈ సందర్భంగా డాక్టర్ మూల జితేందర్ రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నాగబోయిన అక్షయయాదవ్ ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం స్టేషన్‌కు చెందిన నాగబోయిన అక్షయయాదవ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్‌టిఆర్ స్టేడియంలో మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు సెప్టెంబర్ 12,14,16,18,20న బాలబాలికల, సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నాగబోయిన అక్షయ అండర్-14 విభాగంలో బ్యాక్ త్రో, హై జంప్, 60మీటర్స్ రన్నింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కాగా అక్షయ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహర్షి విద్యా లయం సిబిఎస్ఇ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఉత్తమ ప్రదర్శన కనబర్చినందుకు మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. వారితో పాటు ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌లు జ్యోతి,షేక్ లాల్, శ్రీను ఉపా ధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో అక్షయ తల్లిదండ్రులు రజిత శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శ

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని భూక్యా రాంతండా మాజీ సర్పంచ్ తారసింగ్ మాతృమూర్తి వాంకుడోతు జమ్లి అకాల మరణం పొందారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి కంటం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిలం దుర్గేష్, భూక్యా రామ్‌తండా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జాటోతు వల్య, స్థానికులు కార్యకర్తలు ఉన్నారు.

నిధులు కేటాయించాలి : కాళోజీ వాకర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ స్టేడియం అభివృద్ధి కోసం 30 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీకి కాళోజీ వాకర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆవునూరి రవి, కాసిం, మేడ వెంకటేశ్వర్లు రాచకట్ల రవి, గంధసిరి మురళి, పూజారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

తొర్రూర్ సీఐ జగదీష్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనీ తొర్రూర్ సిఐ జగదీష్ అన్నారు. దసరా పండుగ సంబరాల్లో భాగంగా గురువారం మం డలంలోని వెలికట్టే గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడో త్సవాలను ప్రారంభించారు. అనంతరం ఈ మధ్య రోడ్డు ప్రమాదంలో చ నిపోయిన కానిస్టేబుల్ విజేందర్ క్రీడాకారుడు అతనికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. క్రీడాకారులను పరిచయం చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు మానసికోల్లాసా నికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు గెలు పు, ఓటములు సమానంగా భావించి, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగా లని కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి, యువత చెడు దారి పట్ట కుండా క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, క్రీడాకారులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శు క్రవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఎస్సై కుశ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 8వ తేదీ నుంచి మహబూ బాబాద్ కేంద్రంలో ఏబీ ఫంక్షన్ హాల్‌లో దాదాపు 40కి పైగా కంపెనీలు, 2000 పైచిలుకు ఉద్యోగాలు కల్పించనున్నట్టు తెలిపారు. విద్యార్హతలు నైపుణ్యం ఆధారంగాకంపెనీలో ప్రతిభకు తగిన వేతనం లభిస్తుందని అన్నారు. కనీస విద్యార్హతగా పదవ తరగతి నుండి ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఫార్మసీ వారు అర్హులన్నారు. ఏజెన్సీ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకుని 7వ తేదీ సాయంత్రం లో గా కొత్తగూడ పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : వ్యవసాయ అధికారి రామారావు

నవతెలంగాణ-గార్ల



ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నదని, తెగుళ్ల పట్ల రైతులు అప్ర మత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచిం చారు. శుక్రవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వరి పొలాల్లో రైతులతో కలిసి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు తెగుళ్ళ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వరి పంటలో అగ్గి తెగులు, బాక్టీరియా, ఆకు ఎండు తెగులు కనిపిస్తున్నాయని వీటి నివారణకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కిరణ్, మేఘన, పూజిత, రైతులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ- మరిపెడ



రాష్ట్రంలో ఉన్న కల్లుగీత కార్మికులందరికీ అండగా కాం గ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవా రం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో గీతా కార్మికులకు రక్షణ కవచకం వస్తువులను పంపిణీ చే శారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, రామచంద్రనాయక్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి నేతృత్వంలో కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కి ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. కల్లుకు సరైన ధర రాక కుటుంబం ఆర్థిక ఇబ్బందులతోపాటు, చెట్టు ఎక్కిన కుటుంబ యజమాని చెట్టుపై నుంచి జారిపడితే వారి ప్రాణాలకు రక్షణగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో గీత కార్మికులందరికీ రక్షణ కవచకం అందించాలని సంకల్పించా రన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత ఆర్టీసీ బస్సు, మహాలక్ష్మి, గృహ జ్యో తి పథకాలతో అనేకమంది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. 180 రకాల జబ్బులను ఆరోగ్యశ్రీలో లేకుండా తొలగించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీలో పేదోడికి వైద్యం అందుబాటులో ఉండేలా రూ.10లక్షలకు పెంచిం దని అన్నారు. రైతు రుణమాఫీని దసరా దీపావళి లోపు పూర్తి చేస్తామన్నారు. నష్టపోయిన వరద బాధితులకు ప్రతి ఇంటికి రూ.16వేలు తక్షణ సాయం కింద అందించినట్లు తెలిపారు. ఏటా నియోజకవర్గానికి 4500 ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే సంక్రాంతి లోపు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్‌లాల్, కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఐలు మల్లు, మైనార్టీ జిల్లా నాయకులు ఎస్ కె అఫ్జల్ ,అంబటి వీరభద్రం, బంటునాయక్, బత్తిని శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శ్రీనివాస్, సహాయ అధికారి, నరసిం హస్వామి, డిపిఓ కిరణ్ కుమార్, ఎస్‌హెచ్ఓ చిరంజీవి, బీసీ వెల్ఫేర్ అధికారులు కల్పన, ఈశ్వరమ్మ ఉమా రెడ్డి, ఎంపీ ఓ ధరావత్ సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కూలీలకు కూలి రేట్లు పెంచాలని మార్కెట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న కూలీలకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ శుక్రవారం మహ బూబాబాద్ మార్కెట్ ముందు ధర్నా నిర్వహిం చారు. ఆల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కు మ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ అనేక సంవ త్సరాలుగా మార్కెట్‌లో కూలీలుగా పనిచే స్తున్నారని, గతంలో కూడా కూలీలకు కూలి రేట్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వచ్చారని అన్నా రు. రెండేండ్లు అయినా కూలీ రేట్లు పెంచాలని డి మాండ్ చేశారు. ఆరు నెలల ముందే మార్కెట్‌లో మార్కెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో రైతు సంఘాలు కార్మిక సంఘాలు కలిసి రేట్లు తీర్మానం చేసి ఇచ్చిన ట్టు తెలిపారు. ఆరు నెలలు గడుస్తున్నా రేట్లపై ఎలాంటి స్పందన లేకపో వడంతో సరికాదన్నారు. మంచినీటి, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని విశ్రాంతి గది ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మార్కె టింగ్ అధికారి డీఎం, మార్కెట్ సెక్రటరీ స్వయంగా ధర్నా వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీంతో వారు ధర్నా విరమించారు. 15 రోజులలో సమస్యలు పరిష్కరిం చకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో గొడుగు గుట్టయ్య, జనార్ధన్, వినయ్, ప్రవీణ్, బాలు కాంతమ్మ నాగమ్మ హరి, లచ్చు, మన్ని బుల్లి రాణి, మరియమ్మ కాంతి, రాజేశ్వరి, శ్రీను పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజల సమస్యల పరిష్కారం ఎర్ర జెండాతోనే సాధ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మునగలవీడు గ్రామంలో పార్టీ గ్రామశాఖ 6వ మహాసభ సీతారాం ఏచూరి నగర్‌లో సత్యం సత్యనా రాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతకలహాలు సృష్టించి అరాచకత్వానికి పాల్పడుతుందని ఆరోపించారు. దేశ సంపాదనంతా బడా బాబులకు తాకట్టు పెడుతూ దేశాన్ని అధోగతి పాల్జేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందిందని ఆరోపించారు. అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించడంలో జాప్యం తగదని హితవు పలికారు. బాధితులకు వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పేద ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న, మండల కార్యదర్శి పేరుమాండ్ల తిలక్, .ఇసంపల్లి సైదులు, బాబుగౌడ్, బోడమంగ్య, బోడ కిషన్, భూక్య బిచ్చ నాయక్, రామచంద్రు, రఘునాథ్. కే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండ ఎర్ర జెండా : ఆకుల రాజు

కురవి : పేదలకు అండ ఎర్రజెండా మాత్రమే అని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. శుక్రవారం కురవి మండలంలోని కందికొండ గ్రామ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వంగూరి వీరయ్య ఆవిష్కరించారు. కొర్ని మల్లమ్మ, అంబటి పూడి అనిల్ అధ్యక్షతన జరిగిన సభలో ఆకుల రాజు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. వితంతులు, వద్ధాప్య, వికలాంగుల పెంచిన పెన్షన్లను ఇవ్వాలని కోరారు. రైతు భరోసా తక్షణ విడుదల చేయాలని, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్థిక సహాయం, తదితర సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కూలీలకు రూ.12వేల సహాయం అందించాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 15వ తేదీ వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి గ్రామ అభివద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. కందికొండలో ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకొని, భూమిని కాపాడాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా కొర్ని రాములు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, కట్లకష్ణయ్య, పోతుగంటి మల్లయ్య, మాలోతు కిషన్, కొర్ని మల్లమ్మ అనిల్, ఉప్పలయ్య,శ్రీను,పార్టీ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

సమ్మిగౌడ్ చేయూత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో దుర్గా భవాని మాతా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. విగ్రహ దాతగా చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని తొమ్మిది రోజులకు గాను అమ్మవారికి పట్టు వస్త్రాలు బహుకరించి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి,కొండపల్లి రాకేష్ రెడ్డి,బూర కనకయ్య గౌడ్, జల్లేయా కాంబరం, బూర సురేష్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్, శీలం మహేష్,సంతోష్, శ్రావణ్,ప్రకాష్,సుధాకర్, సాయి, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో 20వ వార్డు పత్తిపాక ఏరియాలో శుక్రవారం కేవీపీఎస్ 26 ఆవిర్భావ వారోత్సవాల వేడుకలు నిర్వహించారు. ముందుగా ఇల్లుటూరి లాలయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న పాల్గొని ప్రసంగించారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగిపోతున్నారని, మను వాదాన్ని మట్టుపెట్టాలని సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ ప్రజా ఉద్యమాలు నిర్వహించిందన్నారు. దళిత పేదల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ఏరియా నాయకులు మందుల మహేందర్, అల్వాల ఆనంద్, ఎర్ర శ్రీనివాస్, నాథరి పరమేష్, పులిపాక నాగరాజు, గద్దల కృష్ణ, అల్వాల రత్నం, నాగభూషణం, గుర్రాల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్‌రెడ్డి కన్నుమూత

నవతెలంగాణ - మరిపెడ



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం గ్రామానికి చెందిన ఆయన గత కొంతకాలంగా తీవ్ర అనా రోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్లోని ఓ ప్రముఖ ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ నరేష్‌రెడ్డి మృతిచెందారు. డోర్నకల్ నియోజకవర్గ రాజ కీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షు లుగా పనిచేసే ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువతను మేలుకొలిపారు. 1994లో డోర్నకల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి రెండు ఆకుల గుర్తుపై పోటీ చేశారు. 1999లో తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రెడ్యానాయక్ చేతిలో ఆయన ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు బీఆర్ఎస్ చేరిన ఆయన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జిగా కూడా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్‌రెడ్డి ఆహ్వానంతో చేయి పార్టీలో చేరారు. డోర్నకల్ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రము ఖులు సంతాపం తెలుపుతున్నారు.

పురుషోత్తమాయగూడెంలోఅంత్యక్రియలు

ప్రముఖ రాజకీయ నాయకులు స్నేహ యూత్ వ్యవస్థాపకులు నూకల నరేష్ రెడ్డి అంత్యక్రియలు వారి స్వగ్రామం పురుషోత్తమాయ గూడెంలో వారి వ్యవసాయ క్షేత్రం మామిడి తోట జరుగుతాయని వారి అనుచరులు తెలిపారు. తెల్లవారుజామున పార్థివదేహంను ఇంటికి చేరుస్తారని తెలిపారు. సందర్శనార్థన కోసం కొద్దిసేపు ఇంటి వద్ద ఉంచి అక్కడినుంచి ర్యాలీగా మామిడి తోటకు తరలి స్తారని సాయంత్రం దహనసంస్కారాలు జరుగుతాయని తెలిపారు. నూకల నరేష్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించడానికి పలువురు మంత్రులు పురుషోత్త మాయగూడెంకు రానున్నట్లు తెలిపారు. వారి రాక కోసం ఇప్పటికే జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో మామిడి తోటను పోలీసులు అదుపులోకి తీసుకుని ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్నారు.

యువకుడు అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

యువకుడు అదృశ్యం కాగా కేసు నమోదైన సంఘటన మండలంలో శు క్రవారం చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మం డలంలోని పుల్లూరు పంచాయతీ బొర్రా సత్రు తండకు చెందిన యువకుడు బానోత్ సాయి ఈ నెల 1న పత్తి చేనులో పిచికారీ చేసేందుకు పురుగుల మం దులు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనం పై ఖమ్మం వెళ్లాడు. సాయి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు చుట్టు ప్రక్కల బంధువుల ఇండ్ల లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సాయి తల్లి బానోత్ పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటానని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. మండలంలోని నల్లగుట్ట తండాలో నైనాల గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మండలంలోని నల్లగుట్ట తండాలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శీను మాతృమూర్తి అచ్చు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా పరామర్శించి అండగా ఉంటామని అన్నారు. ఇటీవల మృతిచెందిన ఏర్పుల వెంకటమల్లు కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శుక్రవారం మండలంలో వావిలాల ఒకటవ సెంటర్, బోటిమీద తండా, తదితర గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను, గ్రామ పంచాయ తీలను, ఇండ్లను సందర్శించి తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఎలాంటి పోషక లోపాలు లేకుండా చూడాలని అంగన్వాడీ సెంటర్-1 అంగన్‌వాడీ శ్రీలక్ష్మికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకన్న ఏఎన్ఎం వసంత, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, సూరమ్మ శ్రావణి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యూరు సురేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామ వరద బాధితులకు నిత్యావసర సరు కులను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ శ్రీ సత్య లయన్స్ కంటి హాస్ప టల్ మేరా సోసైటీ ఆధ్వర్యంలో అందించినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద రాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యల సురేష్, లయన్ డాక్టర్ ధారావత్‌రెడ్డి తెలిపారు. రావిరాల గ్రామంలో శుక్రవారం 800 కుటుంబాలకు నిత్యా వసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం వర్షం కారణంగా అతలాకుతలమైన రావిరాల గ్రామ ప్రజలకు తమ వంతుగా నిత్యావసర సరుకులు, పిల్లలకు మహిళలకు న్యూట్రిషన్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, బేరా సొసైటీ ప్రతినిధులు, సంపత్, రమేష్, శీను, రావిరాల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలి'



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో తిరగాలని కోరుతూ చీకటియ పాలెం గ్రామంలో శుక్రవారం దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉపవాస దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చీకటియపాలెం గ్రామ మహిళలు మాట్లాడుతూ కాసం షాపింగ్ మాల్ ఓపెనింగ్‌లో జరిగిన ప్రమాద ఘట నలో ఝాన్సీ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయని, ఆమె త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు బోలగాని పద్మ య్య, పల్లె దయాకర్‌గౌడ్, తండా రవి, బొలగాని రవి, వెలికట్ట యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు బొలగాని ఊర్మిళ, బోలగాని వరమ్మ, బొలగాని లక్ష్మి, బోలగాని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు

మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దొబికెల కుమారస్వామి తల్లి సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ సభ్యులు పరామర్శించి రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్, బత్తుల రామన్న, మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, భూపతి శ్రీను, మేరుగు మధు, మహ్మద్ అలీ, కారింగుల శ్రీను, గడ్డం హరికష్ణ, దారావత్ కీర్యా, బాదావత్ వీరన్న, మాజీ వార్డు మెంబర్ దేవేందర్, బాబ్లు, సాయి, రోహిత్, అజయ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

గుడుంబా స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చినాయక్ తండాలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి జాటోతు భద్రు కు చెందిన గుడుంబా స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 80 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని గుడుంబా తయారు చేస్తూ అమ్మకాలు చేపడుతున్న జాటోతు భద్రుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సురేష్, స్వామి పాల్గొన్నారు.

అన్నారం నుంచి హైదారాబాద్‌కు బస్సు సర్వీసు

నవతెలంగాణ-పర్వతగిరి



నర్సంపేట బస్ డిపో ద్వారా ఉదయం 6.గంటల 25 నిమిషాలకు బయలుదేరే అన్నారం షరీఫ్ మీదుగా హైదారాబాద్‌కు వెళ్లే బస్ సర్వీస్‌ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. అన్నారం షరీఫ్ నుండి మోత్కూర్, ఉప్పల్ (హైదరాబాద్) బస్ సర్వీస్‌ను శుక్రవారం ప్రారంభించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బల్దియా సీఎం హెచ్ఓగా డాక్టర్ రాజారెడ్డి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహనగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంకు సీఎంహెచ్ఓగా డాక్టర్ రాజారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం



బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను రాజారెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేశారు. డాక్టర్ రాజిరెడ్డిని ఔట్సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జేఏసీ అధ్యక్షుడు పుల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి మేకల దేవేంద్ర ప్రసాద్, బైర బోయిన గట్టయ్య, శ్రీకాంత్, సంపత్, పైడయ్య రాజేందర్, వర్షం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి చిత్రపటాల బహుకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో శుక్రవారం మొద్దు పరశురాములు-సరోజన దంపతుల నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర) వ్యవస్థాపక



అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఇలాంటి శుభ కార్యక్రమాలకు ముదిరాజ్ పెద్దలు పాల్గొని పెద్దమ్మ తల్లి చిత్ర పటాన్ని బహుకరిస్తే జాతి అభివద్ధితో పాటు ఐక్యత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగారపు రామ కష్ణ,నీరటి రాజు, పులి దేవేందర్, బరిగెల భాస్కర్,పెండ్యాల కష్ణ, బోనాల రమేష్ ముదిరాజ్, బోనాల ఎల్లస్వామి, స్వరూప,హేమలత, సుమలత, సుస్మిత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆరూరి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ కు చెందిన పాలికోజు శంకరయ్య అనారోగ్యంతో మరణించగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మతుని కుమారుడు



రాము, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడికాల శ్రీధర్, పట్టాపురం ఏకాంతం, వనంరెడ్డి, గూడ నరేందర్ వర్మ, తొర్రి లక్ష్మణ్ యాదవ్ కాట్రోజు రాజు, బొట్ల మధు, విశ్వ బ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షులు అరిగేలా రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పరామర్శ

నవతెలంగాణ-రాయపర్తి

మహబూబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి కేవ్లా నాయక్ ఇటీవల మండలంలోని తమ స్వగ్రామం బాలాజీ నగర్ (టి)



తండాలో మతి చెందగా శుక్రవారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ మధుసూదన చారి వ రామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అండదండలు ఎల్లప్పుడూ శంకర్ నాయక్‌కు ఉంటాయని తెలిపారు. వారితో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీ కవిత, నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రావుల శ్రీధర్‌రెడ్డి, ఏనుగుల రాకేష్‌రెడ్డి, బడే నాగజ్యోతి ఉన్నారు.

శ్రీధర్‌రెడ్డి ఇంట్లో తేనేటి విందు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ధర్నా అనంతరం మండలంలోని ఊకల్లు గ్రామంలోని మాజీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి నివాసానికి ప్రస్తుత ఎమ్మెల్యే హరిష్‌రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎనుగుల రాకేష్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటికి విచ్చేశారు. తేనేటి విందు స్వీకరించి కొంత సమయం విశ్రాంతి తీసుకున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇళ్లల్లో నీటి నిలువలు ఉండడం వల్ల దోమల సంతతి పెరిగి తద్వారా వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతాయని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కరుణాకర్, అంగన్‌వాడి సిబ్బంది, ఏఎన్ఎం హేమలత పాల్గొన్నారు.

ఈ నెల 30వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయాలనుకునేవారు అపరాద రుసుముతో ఈ నెల (అక్టోబర్) 30వరకు అడ్మిషన్లు తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కన్నం అరుణ శుక్రవారం తెలిపారు. పదవ తరగతి లేదా ఇంటర్ కోర్సులను 5సబ్జెక్టులతో ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చునన్నారు. 14సంవత్సరాలు నిండితే పదవ తరగతి 16సంవత్సరాలు దాటితే ఇంటర్‌లో చేరవచ్చునున్నారు. గృహిణిలు, రాజకీయ నాయకులు సామాజిక సేవా కార్యకర్తలు రోజువారీగా పని చేసుకునే వారికి మంచి అవకాశం అన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ అజయ్‌బాబు సెల్ : 8919260509, 9951624126 ను సంప్రదించాలని ఆమె కోరారు.

ఎమ్మెల్సీని కలిసిన కాశిబుగ్గ దసరా సమితి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్యను ప్రతినిధి బందం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో నిర్వహిస్తున్న దసరా వేడుకలు, రావణాసుర వద కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ సారయ్యను ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ సారయ్య ప్రభుత్వ తరుపున అన్ని ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, ప్రతినిధులు గుల్లపెల్లి రాజ్‌కుమార్, గోరంటల మనోహర్, గోరంటల రాజు, మార్త ఆంజనేయులు, రాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వంద గజాల కల నెరవేరేదెప్పుడు ?

భూనిర్వాసితులకు ఆశలు నిరాశలేనా..

గజం కొనలేని పరిస్థితిలో అవస్థలు

సీఎం రేవంత్‌రెడ్డి హామీలు సైతం అమలు కాక ఆందోళన

నవతెలంగాణ-గీసుగొండ

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో 2017లో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు భూసేకరణ చేసింది. ఈ భూ సేకరణ 9గ్రామాల రైతులు వద్ద నుంచి 670మంది నుంచి దాదాపు 1260ఎకరాలు సేకరించి ఎనిమిదేండ్లు కావస్తున్నా భూ నిర్వాసితులకు ఇచ్చిన 100గజాల హామీ నేరవేర్చకపోవడంతో మెగా టెక్స్‌టైల్ పార్కు భూనిర్వాసితులు భగ్గుమంటున్నారు. 20గుంటలలోపు 50గజాలు, 20 గుంటల పైబడిన వారికి 100 గజాలు, ఎకరం దాటితే ఎకరానికి వంద గజాలు ఇస్తామని చింతలపల్లి పైలాన్ సమీపంలో నిర్వాసితులకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం పడిపోవడం, భూములకు ధరలు పెరగడంతో నిర్వాసితులకు ఇచ్చిన మాట నీటమూటలుగా మిగిలిపోయింది.

గజం భూమి కొనలేని పరిస్థితి.. !

టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులు భూముల విలువ అమాంతం పెరిగి పోవడంతో ఒక గజం భూమి కూడా కొనలేని స్థితిలో వున్నారు. అనాడు టెక్స్ టైల్ ఏర్పాటులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి ఎకరానికి వంద గజాలు ఇస్తా అని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు నెరవేరలేదు.

వంద గజాలతో పాటు..ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం : సీఎం రేవంత్ హామీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఏడాది జూన్ నెలలో టెక్స్ టైల్ పార్కును సందర్శించి భూనిర్వాసితులు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పాలన ప్రజాపాలన అని అన్నారు. టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన ప్రతి బాధితునికి ఎకరాకు వంద గజాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. కేటాయించిన ప్రదేశంలో ఒక గ్రామానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించి బ్రహ్మాండమైన టౌన్ షిప్ మాదిరిగా అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అయినప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. మూడు నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి పనులు మొదలు పెట్టకపోవడంతో భూనిర్వాసితుల అభద్రత భావంతో వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఆశ చూపి ఆగం చేసిండ్రు : భూర్గుల యుగేందర్
(భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు)



అనాడు టెక్స్‌టైల్‌లో భూములు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో వున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కాలయాపన చేసింది. ఇప్పటికీ మేము భూములు కోల్పోయి ఎనిమిది సంవత్సరాలు కావొస్తోంది. కానీ ఇప్పటి వరకు ప్లాట్ హామీ కల కలగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవతీసుకోవాలి. గుంట నుండి ఎకరం, ఎకరం నుండి పైకి ఎన్ని ఎకరాలు పోతే అన్ని ఎకరాలకు ఒక్కక్క ఎకరానికి వంద గజాలు చొప్పున ఇప్పించాలని ఎమ్మెల్యే ను కోరారు.సీఎం రేవంత్ రెడ్డి మూడు నెలల క్రితం టెక్స్ టైల్ పార్కును సందర్శించినప్పుడు భూనిర్వాసితులకు ఇచ్చే స్థల కేటాయించిన ప్రదేశంలో కొత్త గ్రామ ఏర్పాటుకు కషి చేసి తమను ఆదుకోవాలి.

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లను పారదర్శకంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

డీఎస్సీ ఉత్తీర్ణత పొంది 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రి యను అత్యంత పారదర్శకంగా సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో కొనసాగు తున్న ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఎంతమంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారని, ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారని, ఒక్కొక్కరికి ఎంత సమయం పడుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఫోన్ ద్వారా సమాచారం అందించి ధ్రువపత్రాల పరిశీ లనకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. ఈ పరిశీలన ప్రక్రియ అక్టోబర్ ఐదు లోపు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 301 పోస్టులకు గాను 903 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లులను



15 బందాల ద్వారా ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తున్నామని, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరిశీలిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట డిఈఓ జ్ఞానేశ్వర్, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ కష్ణమూర్తి ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు గౌరవం

- మంత్రి సురేఖను విమర్శించే స్థాయి నరేందర్‌కు లేదు

- పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్

నవతెలంగాణ కాశిబుగ్గ

కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు సరైన గౌరవం గుర్తింపు లభిస్తుందని, గత బీఆర్ఎస్ పాలనలో మహిళలకు అడుగడుగున అవమానాలే ఎదురయ్యాయని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. వెంకట్రామ జంక్షన్ సమీపంలోని దయానంద కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. మంత్రి కొండా సురేఖ నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను విరమించుకున్నట్లు పత్రికాముఖంగా ప్రకటించినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కొండా సురేఖపై విమర్శలు చేసే స్థాయి మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు లేదన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ క్యాబినెట్‌లో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్ కోల్పోయిన బుద్ధి రాలేదన్నారు. మరోసారి మంత్రి



కొండా సురేఖపై అసత్య ఆరోపణలు చేస్తే రోడ్లమీద తిరగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం ప్రభాకర్, పోలేపాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, కొండవీటి సదానందం, పప్పు వేణు, గూడ నవీన్, దౌడు నాగరాజు, కొంక వెంకటేశ్వర రావు, శ్యామల, రవి, బిక్షపతి, కుమారస్వామి, జ్యోతి బాసు, శారదా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస కేంద్రాలు ప్రగతి అభివృద్ధి సోపానాలు

పైడాకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

బాదావికాస స్వచ్ఛంద సేవ కేంద్రాలు ప్రగతి అభివృద్ధి సోపానాలు అని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుసాపురం గ్రామంలో బాలవికాస మహిళా కేంద్రం తరుపున ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని అశోక్ ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యంగా బాలవికాస కేంద్రాలు ముందుకు సాగుతున్నాయన్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని, బాల వికాస కేంద్రాలు ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. బాల వికాస కేంద్రాలు ముఖ్యంగా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, వితంతువుల సాధికారత, అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఉచిత విద్య అందించి ప్రయోజకులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అభివద్ధి అధికారి జవహర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి



జితేందర్‌రెడ్డి, బాల వికాస ఎండి మదన్ మోహన్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ బాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ ఆలయ కమిటీ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ- నెక్కొండ





నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల ఆలయ కమిటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గా కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలుగా గుంటుపల్లి ప్రభాకర్ రావు, కొత్తకొండ గణేష్, రాపాక అనిల్, కొంగర హైమావతి శ్రీనివాస్, ఆలయ అర్చకులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా బూరుగుపల్లి వెంకట నరసింహ శాస్త్రి లతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత పదవీ ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఆలయ ధర్మకర్తలుగా సోమ సత్తిరెడ్డి, దేవనబోయిన వీరస్వామి, కక్కెర్ల శ్రీనివాస్, కొలకనూరి యాకలక్ష్మిశంకర్, ఆలయ అర్చకులు,ఎక్స్ అఫీషియో సభ్యులుగా బూరుగుపల్లి భవిశాస్త్రి లతో దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆర్.సమత పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ నెక్కొండ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులు ఈదునూరి సాయి కష్ణ, కుసుమ చెన్నకేశవులు, బండి శివ, తదితరులు పాల్గొన్నారు.

16వ విడత సామాజిక తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో జవహర్ రెడ్డి అధ్యక్షతన ప్రిసైడింగ్ ఆఫీసర్ వెంకట నారాయణ



16వ విడత సామాజిక తనకి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 2023ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో 2కోట్ల 14 లక్షల 89వేయిల95రూపాయల పనులను 2024 సెప్టెంబర్ 27 నుంచి 2024అక్టోబర్ 3వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో పనులను తనిఖీ బందం వారు తనిఖీ నిర్వహించి గ్రామ సభలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ సాంబయ్య, ఎస్క్యూ సిఓ కిష్టయ్య, ఏపీవో ప్రసూన, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పి కొమురయ్య, మండల ఈసీ మనోహర్, మండల టెక్నికల్ అసిస్టెంట్ రామయ్య, అరుణాకర్, అశోక్, కుమార్, బిఎఫ్‌టి శ్రీపాల, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌కు లైబ్రరీ సైన్స్‌లో డాక్టరేట్

నవతెలంగాణ-ములుగు

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న బి. జగదీష్‌కు కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.



గ్రంథాలయ శాస్త్రం లో 'ఇంపాక్ట్ ఆఫ్ ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్ ఆన్ ది స్టూడెంట్స్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనలటికల్ స్టడీ' అనే అంశంపై డాక్టర్ ఎం. అంజయ్య పర్యవేక్షణలో ఆయన చేసిన పీహెచ్‌డీ పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. జగదీష్‌కు లైబ్రేరియన్‌గా 11ఏండ్ల అనుభవం ఉందినకాకతీయ, హైదరాబాద్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లలో లైబ్రరీ సైన్స్ కోర్సులకు కౌన్సిలర్‌గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మల్లేశం అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఓపెన్ స్కూల్ దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-ములుగు

రెగ్యులర్ పాఠశాల విద్య అవకాశం లేని విద్యార్థులు, గృహిణులు, నిరుద్యోగుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దూర విద్యా విధానంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియను తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం సంచాలకులు పివి. శ్రీహరి ఈనెల 31 వరకు పొడిగించినట్లు ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ క్యాతం రాజేందర్ శుక్రవారం పేర్కొన్నారు. పదవ తరగతిలో అడ్మిషన్ కోసం పుట్టిన తేదీ దవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణపత్రం, ఆధార్, జిరాక్స్ ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఓపెన్ ఇంటర్‌లో సి.ఇ.సి, హెచ్.ఈ.సిలో ప్రవేశాల కోసం పదవ తరగతి మార్కుల మెమో, కుల దవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, తీసుకువచ్చి అభ్యర్థులు దూర విద్యా విధాన అధ్యయనకేంద్రానికి చేరుకొని సంబంధిత నిర్దేశిత ఫీజులు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. పూర్తి వివరాలకు ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిరుప సతీష్‌కుమార్‌ను 9948427050 నెంబర్‌లో సంప్రదించగలరని తెలిపారు.

గన్నీ బ్యాగుల్లో తెచ్చే పత్తిని కొనుగోలు చేయాలి

- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్

నవతెలంగాణ కాశిబుగ్గ

రైతులు పండించిన పత్తిని గోనె సంచుల్లో మార్కెట్‌కు తీసుకువస్తే సీసీఐ కొనుగోలు చేయాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐకేఎఫ్ నాయకులు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, ఏనుమాముల



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ మార్కెట్ బైలాను అనుసరించి రైతులు తమ పంట ఉత్పత్తులను తీసుకువచ్చే గన్నీ బ్యాగులకు పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బులు చెల్లించాలన్నారు.రైతు పంట అమ్ముకున్నానంతరం గోనెసంచులకు రావాల్సి డబ్బులను వ్యాపారులు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. మార్కెట్ బైలా ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా గోనెసంచులకు ధరలు పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి కుసుంబ బాబూరావు అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ నాయకులు నక్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, ఐత నగేష్ పాల్గొన్నారు.

కోర్టు తీర్పునకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సీఎం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్

నవతెలంగాణ కాశిబుగ్గ

సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం 18వ డివిజన్ ప్రతాప్ నగర్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సమావేశానికి హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును మొట్టమొదట స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు అందుకు విరుద్ధంగా డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 9న అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నల్లజెండాలతో నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బిర్రు మహేందర్, కల్లేపల్లి ప్రణయ్ దీప్, కందికట్ల విజయ్, తడుగుల విజయ్, ముక్కెర ముఖేష్, గోపాల్, సుధాకర్, మల్లన్న, రాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించిన వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ ఎన్జీవోఎస్ కాలానికి చెందిన రవి రోహిణి హాస్పిటల్ సెక్యూరిటీ ఇన్చార్జిగా పని చేస్తున్నారు. ఇంటి సమస్యలతో జీవితం మీద



విరక్తి చెంది ఆత్మ హత్య చేసుకోవడానికి హంటర్ బ్రిడ్జ్ వద్ద రైలు పట్టాలపైకి వెళ్లు చుండగా అక్కడ ఉన్న వ్యక్తులు 100కి కాల్ చేయగా, బ్ల్యూ కోల్ట్ డ్యూటీ లో ఉన్న సీహెచ్ చిరంజీవిరెడ్డికి సమాచారం వచ్చిన వెంటనే హుటాహుటిన అక్కడికి వెళ్లి అతన్ని కాపాడారు. అతన్నితీసుకొని వచ్చి కౌన్సెలింగ్ చేసి అతని కుటుంబ సభ్యులకు అప్పగించినారు. 100 డైల్ కి కాల్ కి వెంటేనే స్పందించి, ఒక వ్యక్తి ప్రాణం కాపాడిన చిరంజీవి రెడ్డి ని ఉన్నత అధికారులు ప్రశంసించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్ భూపాలపల్లి
శనివారం అక్టోబర్ 05, 2024

జూనియర్ లెక్చరర్ నియామకాలు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డిఎస్సీ తో పాటు జూనియర్ లెక్చరర్స్ నియామకాలు తక్షణమే చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో డిఎస్సీ ఫలితాలు విడుదల చేసి అక్టోబర్10 నాటికి నియామకాలు చేస్తామని ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేశారు. డిఎస్సీ రాసిన అభ్యర్థులు, ప్రధానంగా మంచి ర్యాంకు సాధించి ఉద్యోగం పొందిన వారు,జూనియర్ లెక్చరర్స్ పరీక్షలలో కూడా మంచి ర్యాంకు సాధించారని అన్నారు. డిఎస్సీలో ఉద్యోగం సాధించిన అభ్యర్థి జెఎల్ ఉద్యోగం సాధించిన తర్వాత మళ్లీ టీచర్ పోస్టును వదిలేసే అవకాశం ఉంటుందని డిఎస్సీ ఫలితాలు, లెక్చరర్ పోస్టులు నియామకాలు చేపట్టితే ఈ సమస్యలు తలెత్తే అవకాశం ఉండదని అన్నారు. తక్షణమే ఈ నియామకాలు చేపట్టాలని కోరారు.

కోట గుళ్ళ లో మహిళ ప్రొబిషనరీ ఎస్ఐ పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్ లో మహిళ ప్రొబిషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గైక్వాడ్ అమూల్య శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

మహాదేవపూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైట్లు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సెంట్రల్ లైట్లు విద్యుత్ వెలుగులను విరజిమ్ముతున్నాయి రాత్రి వేళల్లో రహదార్ల పై కొత్త కాంతులు. వచ్చాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సెంట్రల్ లైట్లు వెలగక ప్రధాన రహదారిపై చీకట్లు కమ్ముకున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైట్ల వెలుగుతో కాంతులు విరజిమ్ముతున్నాయి. గురువారం రాత్రి మంత్రి డి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుల ప్రధాన రహదారి పై సెంట్రల్ లైట్లను విద్యుత్ లైన్లలో లోపాలను సవరించి, కొత్త లైట్లు అమర్చి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం చేశామని అన్నారు. కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన సెంట్రల్ లైట్లు ప్రారంభోత్సవంతో మండల కేంద్రంలో ప్రధాన రహదారులు విద్యుత్ కాంతులతో వెలుగులు వచ్చాయని అన్నారు., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యువజన అధ్యక్షుడు కట్కం అశోక్ బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అస్రార్ ఖురేషి.

మత్స్య సొసైటీ అభివృద్ధికి కృషి : ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



చిలంచర్లలో ఉచితచాప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ - మరిపెడ

మత్స్యకారుల సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని, వారు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 100శాతం సబ్సిడీతో 62 వేల చేప పిల్లలను మంజూరు చేయగా వాటిని ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే రామ్ చందర్ నాయక్‌లు చెరువులో వదిలిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో తెలంగాణను ఆర్థికంగా లూటీ చేసిందని ఆరోపించారు. ఆర్థిక సంపాదన కుటుంబ పాలనతో దివాలా దిగించారని విమర్శించారు. ఇటీవల కాలంలో వచ్చిన వరదలకు మహబూబాద్ జిల్లాలో 196 కుంటల చెరువులకు గండ్లు పడినట్లు రామచంద్రనాయక్ తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో 56 చెరువులకు గండిపడి చెరు వులో నీరు లేకుండా బయటికి వెళ్లినట్లు చెప్పారు. దీంతో మత్స్యకారులు పోసిన చాపలు బయటకు వెళ్లిన విషయాన్ని సొసైటీ సభ్యులు గతంలో మా దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వారందరిని ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందన్నారు. సుమారు



నాలుగు కోట్లు బడ్జెట్‌తో మత్స్య సొసైటీ అభివృద్ధి జరుగుతాయని, కానీ ముందుగా రెండు కోట్ల నిధులతో అన్ని చెరువులకు చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, అంబటి వీరభద్రం, బంటు నాయక్, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,మత్స్య సహకార సొసైటీ అభివృద్ధి జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిఎఫ్ఓ వీరన్న నాయక్, ప్రత్యేక అధికారి జయ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చల్లా సహదేవ్, జిల్లా నాయకులు అధ్యక్షులు పిట్టల ధనంజయ్ ,ఎంపీఓ సోములా నాయక్, పంచాయతీ కార్యదర్శి ఉమేష్, చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ఎం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్, గ్రామ అధ్యక్షులు చెన్నమనేని ఉపేందర్, తదితరులు ఉన్నారు.

వ్యక్తి మృతి

ఎస్సై చిర్ర రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నెల్లికుదురు ఎస్ఐ చిర్రా రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు గ్రామానికి చెందిన బచ్చు సాకేత్, (22) గత 6 నెలల నుండి ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు, ఉద్యోగం లో ఒత్తిడి తట్టుకోలేక మనస్తాపంతో క్షణికావేశంలో గురువారం రాత్రి పడుకున్న తరువాత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుని తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తలిపారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన మహేష్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాశక్తి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మహేష్ తెలిపారు.

ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు అన్యాయం

ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌగిలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉద్యోగ నియామకాలలో మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశం దొర్నాల రాజేంద్ర మాదిగ అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ గత 30 ఏళ్ల పోరాట చరిత్ర కలిగిన 59 ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు తీర్పును మేము స్వాగతిస్తున్నామని చెప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై అధ్యయనం చేయడానికి కమిటీ వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుపై సిఫార్సులు చేయడానికి కమిటీ వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను విస్మరించాడన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చాక ఎస్సీ వర్గీకరణ చేయకుండా వివి ధ కోర్సుల్లో అడ్మిషన్స్ జరుపుతుండడం ఉద్యో గుల భర్తీ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాది గలకు అన్యాయం చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. 9న నిరసన కార్యక్రమం, 15న హై దరాబాదులో సభ విజయవంతానికై భూపాల పల్లి జిల్లాలోని అన్ని మండలాల ఇన్చార్జిలను నియమించి నిరసన కార్యక్రమాలు విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జిల్లా, మండల, గ్రామస్థాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆడపడుచులకు కానుక ఉన్నట్లా ? లేనట్లా ?

ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు చీరల పంపిణీపై రాని స్పష్టత ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న మహిళలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కానుకలు ఈసారి లేనట్లుగానే కనిపిస్తోంది. బతుకమ్మ చీరల పంపిణీని రద్దు చేస్తున్నామని. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు మాత్రమే ఏడాదికి రెండు చీరలను ఉచితంగా అందజేస్తామని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ దానిపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. ఓ దశలో చీరలకు బదులుగా ఆడపడుచులకు ఒక్కొక్కరికి రూ.500 నగదును వారి ఖాతాల్లో జమ అవుతాయని వెలువడలేదు. మరోవైపు బతుకమ్మ వేడుకలు మండలంలో ప్రారంభమయ్యాయి. ఆడపడుచులు తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలతో సందడి చేస్తున్నారు. అయితే



ప్రభుత్వం బతుకమ్మ కానుకగా ఏం ఇస్తుందా? అనే దానిపై మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదిశగా దష్టి సారించకపోవడంతో ఈ యేడు కానుకలు లేనట్లుగానే తెలుస్తోంది.

గత ప్రభుత్వంలో చీరల పంపిణీ..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కొన్నేళ్ల పాటు ఆడపడుచులకు చీరలను కానుకగా అందించింది. బతుకమ్మ వేడుకల ప్రారంభానికి ముందుగానే మండలానికి అవసరమైన చీరలను పంపించేది. వాటిని డీఆర్డీఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఎంతో ఆర్భాటంగా పంపిణీ చేసేవారు. రేషన్ కార్డు కలిగి ఉండి, 18 ఏళ్ల వయస్సు నిండిన యువతులు, మహిళలందరికీ ఈ చీరలను అందించేవారు.

గతేడాది మండలంలో 15 గ్రామాలకు గాను 8,906 చీరలను ప్రభుత్వం పంపిణీ చేసింది. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన చీరల నాణ్యతపైన అప్పట్లో పలువురు మహిళలు అసహనం వ్యక్తం చేశారు. పలుచోట్ల చీరలను దగ్ధం చేసిన మహిళలు అప్పటి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళనలను సైతం చేపట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ సైతం చీరల నాణ్యతపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యం లోనే వాటి పంపిణీని రద్దు చేసినట్లుగా తెలుస్తోంది.

ఎస్‌హెచ్‌జి మహిళలకు మాత్రమే...

ఇటీవల హైదరాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించారు.స్వయం సయక సంఘాల్లోని సభ్యులకు మాత్రమే ఏ డాదికి రెండు చీరలను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. దీంతో లబ్దిదారుల సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశముంది. అయితే ప్రభుత్వం ఇచ్చినా అవి కూడా ప్రస్తుత బతుకమ్మ పండుగకు అందేలా కన్పించడం లేదు. బతుకమ్మ వేడుకలు మండలంలో ప్రారంభమయ్యాయి. దసరా పండగ సైతం మరో 8 రోజుల్లోనే ఉంది. ఇప్పటికిప్పుడు చీరలను జిల్లాకు పంపించినా జిల్లా నుంచి మండలాలకు అక్కడి నుంచి గ్రామాలకు పంపిణీ చేయడం అసాధ్యంగానే మారనుంది. కాగా చీరలకు బదులుగా రూ.500 నగదును మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జను చేస్తుందనే చర్చ సైతం జోరుగా సాగింది. దీనిపై మహిళల్లో హర్షం వ్యక్తమైంది. ప్రభుత్వం చీరలకు బదులుగా నగదు జమచేస్తుందనే ప్రచారం వారిలో ఆనందం నింపింది. అయితే దీనిపై ప్రభుత్వం కానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో అది ప్రచారం గానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ కానుకలను అందిస్తుందా? లేక వాటిని రద్దు చేస్తుందా? అనేదానిపై ప్రస్తుతం మహిళా వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రభుత్వం నిర్ణయంపై వారు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే అధికారికవర్గాల్లో మాత్రం ఈ యేడు బతుకమ్మ కానుకలు ఉండకపోవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.